ప్రజాశక్తి

బుధవారం 5 మార్చి 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

పట్టభద్రుల విజేత ఆలపాటి

- 82,320 ఓట్ల ఆధిక్యతతో గెలుపు
- రాజేంద్ర ప్రసాద్‌కు వచ్చిన ఓట్లు 1,45,057
- కెఎస్ లక్ష్మణరావుకు 62,737 ఓట్లు
- పోటీ చేసిన 25 మందిలో 23 మంది డిపాజిట్ల గల్లంతు

ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు ఎన్నిక ధ్రువీకరణపత్రం అందిస్తున్న రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ భారీ ఆధిక్యతతో గెలుపొందారు. గతనెల 27న జరిగిన పోలింగ్‌లో పోలైన ఓట్ల లెక్కింపు మంగళవారం ఉదయం ముగిసింది. సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం వరకు దాదాపు 24 గంటల పాటు లెక్కింపు ప్రక్రియ కొనసాగింది. మొత్తం పోలైన ఓట్లను 9 రౌండ్లలో లెక్కించారు. ప్రతి రౌండ్‌లో సగటున 28 వేల ఓట్లను లెక్కించారు. మొత్తం 2,41,774 ఓట్లు పోలవ్వగా 26,909 ఓట్లు చెల్లలేదు. 2,14,865 ఓట్లు చెల్లినట్టు నిర్ధారించి వాటిని మొదటి ప్రాధాన్యత ప్రాతిపదికన లెక్కింపు ప్రారంభించారు. మొదటి ప్రాధాన్యతలోనే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు 1,45,057 ఓట్లు వచ్చాయి. లక్ష్మణరావుకు 62,737 ఓట్లు రాగా. లెక్కింపు ముగిసిన ▶ 2లో

టిడిపి, పిడిఎఫ్, ఇతర అభ్యర్థులకు రౌండ్ల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు

లెక్కింపు రౌండ్	టిడిపి	పిడిఎఫ్	చెల్లనివి	లెక్కించినవి	ఇతరులు
మొదటి రౌండ్	17,194	7,214	3,070	28,312	834
2వ రౌండ్	17,527	6,742	3,005	28,000	726
3వ రౌండ్	16,722	7,404	2,978	27,993	889
4వ రౌండ్	16,236	7,828	3,035	27,992	893
5వ రౌండ్	16,916	7,535	2,800	28,000	749
6వ రౌండ్	17,028	6,844	3,331	27,974	771
7వ రౌండ్	16,447	7,251	3,358	27,926	870
8వ రౌండ్	16,900	7,201	3,229	28,202	872
9వ రౌండ్	10,087	4,718	2,103	17,375	467
మొత్తం రౌండ్లు	1,45,057	62,737	26,909	2,14,865	7071

7న మహిళల నుంచి ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాశక్తి -గుంటూరుజిల్లా ప్రతినిధి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 7న జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ల మహిళల కోసం ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం చేపడుతున్నామని జిల్లా ట్రైనీ ఐపిఎస్ అధికారి దీక్ష మంగళవారం తెలిపారు. పోలీసుశాఖ తరుపున పరిష్కరించాల్సిన సమస్యలపై జిల్లాలోని మహిళలంతా విజ్ఞాపనలను ఇవ్వొచ్చని అన్నారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం 'మహిళా ఫిర్యాదుల విండో' కార్యక్రమాన్ని రూపొందించామని, ఫిర్యాదులను సంబంధిత పోలీస్‌స్టేషన్ల అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు.

మంత్రి వ్యాఖ్యలు సరికాదు : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల ఫలితాల సందర్భంగా యుటిఎఫ్ అభ్యర్థికి వైసిపి ముద్ర వేస్తూ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడటం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఉపాధ్యాయుల పక్షాన యుటిఎఫ్ పోరాడుతుందని పేర్కొన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు జిఒ 117పై, సిపిఎస్ రద్దు కోసం, పిఆర్‌సి ఆందోళనల్లో యుటిఎఫ్ ముఖ్యభూమిక పోషించిందని గుర్తు చేశారు. ఆ పోరాటాల ఫలితంగానే నేడు కూటమి అధికారంలోకి రావటానికి మార్గం సుగమం అయ్యిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పోరాటాలు చేసినప్పుడు టిడిపి ముసుగులో ఉన్నామా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల మధ్య చీలికలు తేవటానికి ఉపాధ్యాయుల్ని, సంఘాలను కించపరిచే మాటలు మానుకోవాలని హితవు పలికారు. యుటిఎఫ్ ఎప్పుడూ ఉపాధ్యాయుల పక్షమేనని ఈ సందర్భంగా యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ స్పష్టం చేశారు.

వాట్సాప్ ద్వారా టెన్త్ హాల్ టిక్కెట్లు : డిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలోని పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సంబంధించి హాల్ టిక్కెట్లు వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9552300009 నంబర్‌కు హాయ్ అని మెస్సేజ్ పెట్టి సేవలను ఎంచుకొని హాల్ టిక్కెట్ పొందవచ్చని పేర్కొన్నారు. పాఠశాల లాగిన్‌లోనూ హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఫీజు చెల్లించలేదని ప్రైవేటు పాఠశాలలు హాల్ టిక్కెట్లు నిలిపివేసే పరిస్థితి రాకుండా ప్రభుత్వం ఆన్‌లైన్ హాల్‌టిక్కెట్లను అందుబాటులోకి తెచ్చినట్లు డిఇఒ పేర్కొన్నారు.

సిఎంతో జంగా కృష్ణమూర్తి, శ్రీకృష్ణదేవరాయులు, జి.వి.ఆంజనేయులు

ఎమ్మెల్యేల కోటాపై ఆశ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీలుగా స్థానం పొందేందుకు ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు టిడిపి నాయకులు దృష్టి సారించారు. ఎమ్మెల్యే టిక్కెట్లు రాని వారు ఎమ్మెల్సీ పదవి కోరుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యేలు కొమ్మాలపాటి శ్రీధర్, ▶ 2లో

రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.21 (బుధవారం - సాయంత్రం)

సహర్ : 5.06 (గురువారం - ఉదయం)

కబ్జాకు గురైన ఇరిగేషన్ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఇరిగేషన్ శాఖ స్థలం కబ్జా చేసి విక్రయం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

గ్లోరి క్రైస్టు చర్చి ఎదురుగా కబ్జాకు గురైన ఇరిగేషన్ శాఖ స్థలాన్ని అధికారులు మంగళవారం పరిశీలించారు. ఇరిగేషన్ స్థలాన్ని కబ్జా చేయడంతోపాటు ప్లాట్‌లు వేసి విక్రయిస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు. భూ కబ్జాకు పాల్పడిన స్థలం అమ్మకాలతోపాటు కొన్ని ఇళ్ళు నిర్మించారని గుర్తించారు. కబ్జా చేసిన వారు అందుబాటులో లేరని, దీనిపై తాము పరిశీలించిన అంశాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆర్ఐ తెలిపారు. పరిశీలనలో విజయపురిసౌత్ సచివాలయం సర్వేయర్ మనోజ్, విఆర్ఒ రవి కుమార్, ఇరిగేషన్ క్యాంపు గార్డ్ వెంకటేశ్వర్లు, విఆర్ఎ రవి పాల్గొన్నారు.

పట్టభద్రుల విజేత ఆలపాటి

(మొదటి పేజీ తరువాయి)

తరువాత టిడిపి అభ్యర్థి ఆలపాటి తన సమీప ప్రత్యర్థి, పిడిఎఫ్ అభ్యర్థి అయిన కె.ఎస్.లక్ష్మణరావుపై 82,320 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్ఒ) అయిన గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ప్రకటించారు. మొత్తం 25 మంది అభ్యర్థులు బరిలో ఉండగా వీరందరికి కలిపి 7071 ఓట్లు వచ్చాయి. 23 మంది అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు.

లెక్కింపు ప్రారంభమైన తరువాత ప్రతి రౌండ్‌లోనూ ఆలపాటికి సగటున 9 వేల నుంచి 10 వేల వరకు ఆధిక్యత రావడంతో మొత్తం మూడు రౌండ్లు పూర్తయ్యే సరికి ఆయన విజయం ఖరారైంది. ఆర్ఒ నాగలక్ష్మి, ఎన్నికల పరిశీలకులు వి.కరుణ, గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ, పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్‌వో ఖాజావలి, వివిధ ప్రాంతాలకు చెందిన డిప్యూటీ కలెక్టర్లు ఓట్ల లెక్కింపులో పాల్గొన్నారు. విజయం సాధించిన రాజేంద్ర ప్రసాద్‌ను పలువురు టిడిపి, జనసేన నాయకులు అభినందించారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు లెక్కింపు కేంద్రానికి వచ్చి ఆలపాటిని అభినందించారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

పన్నులు నూరుశాతం వసూలు చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల చివరి నాటికి ఈ ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో ఆస్తిపన్ను, ఖాళీస్థలం పన్ను, నీటి ఛార్జీలు నూరు శాతం వసూలుపై మంగళవారం వార్డు సచివాలయ కార్యదర్శులతో, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, రెవిన్యూ అధికారితో కమీషనర్ ఎం.జస్వంతరావు సమీక్షించారు. పురపాలక సంఘ పరిధిలో బకాయిలు ఉన్న ప్రతి అసెస్మెంట్ యజమాని పన్ను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆస్థి, ఖాళీ స్థలం నీటి పన్నులు మార్చి 31 నాటికి నూటికి 100 శాతం వసూళ్ళే లక్ష్యంగా పనిచేయాలని, క్రొత్తగా నిర్మించిన/పాత భవనాలపై అదనంగా నిర్మించిన భవనాలను గుర్తించి పన్నులు విధించాలని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్ బి.కనకరావు, రెవిన్యూ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు, మున్సిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఎస్. బెయిలీ బాబు, సయ్యద్ జహంగీర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ జస్వంతరావు

ఎమ్మెల్యేల కోటాపై ఆశ

(మొదటి పేజీ తరువాయి)

జంగా కృష్ణమూర్తి, మోపిదేవి రమణరావు, మక్కెన మల్లికార్జునరావుతోపాటు పలువురు సీనియర్ నాయకులు ఎమ్మెల్యేల కోటాలో అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఈ మేరకు అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న చంద్రబాబును మంగళవారం పలువురు కలిశారు. అయితే చంద్రబాబు ఎవరికీ హామీ ఇవ్వలేదు.

ఎన్నికల సమయంలో పెదకూరపాడు టిక్కెట్ వదులుకున్న కొమ్మాలపాటి శ్రీధర్‌కు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని ఎన్నికల ప్రచారంలోనే చంద్రబాబు ప్రకటించారు. పెదకూరపాడులో భాష్యం ప్రవీణ్ విజయం కోసం శ్రీధర్ కృషి చేశారు. గతంలో వైసిపిలో ఎమ్మెల్సీగా ఉన్న జంగా కృష్ణమూర్తి ఎన్నికల ముందు టిడిపిలో చేరారు. దీంతో మండలి చైర్మన్ కె.మోషెన్ రాజు జంగాపై అనర్హత వేటు వేశారు. దీంతో ఎన్నికలల్లో విజయంకోసం సహకరిస్తే ఎమ్మెల్సీ ఇస్తానని చంద్రబాబు జంగాకు హామీ ఇచ్చారు. గురజాలతో పాటు పల్నాడులో ఆయన ఎన్నికల ప్రచారంలో టిడిపి అభ్యర్థుల విజయం కోసం కృషి చేశారు. ఈ నేపథ్యంలో నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు, చీఫ్‌విప్ జి.వి.ఆంజనేయులతో కలిసి చంద్రబాబును కృష్ణమూర్తి కలిశారు. ఆయనకు అవకాశం ఇవ్వాలని లావు శ్రీకృష్ణదేవరాయులు కోరారు. అయితే జంగాకు ఇటీవల తిరుమల, తిరుపతి దేవస్థానం బోర్డులో సభ్యులుగా నియమించడంతో ఆయనకు ఈసారి అవకాశం ఇస్తారా కొంత సమయం పడుతుందా అనేది స్పష్టత లేదు. వైసిపిలో రాజ్యసభ సభ్యుడుగా ఉన్న మోపిదేవి వెంకట రమణరావు ఇటీవల తన పదవికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. ఆయన వదులుకున్న రాజ్యసభ స్థానాన్ని మంత్రి నారా లోకేష్ అనుచరుడు సానా సతీష్‌కు కట్టబెట్టారు. ఇందుకు ప్రతిఫలంగా ఎమ్మెల్సీ ఇస్తామన్న హామీ ఎంత వరకు నెరవేరుతుందనేది చర్చనీయాంశంగా మారింది. వినుకొండలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు కూడా ఎమ్మెల్సీ ఆశిస్తున్నారు.

ఎమ్మెల్సీ పదవులు ఆశించిన అనేక మందికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇస్తున్నారు. ఇప్పటికే టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఇచ్చారు. ఇదే కోవలో మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవికి మాదిగ వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా నియమించారు. మన్నవ మోహన్‌కృష్ణకు కూడా టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారు. జనసేన నుంచి చిలకలపూడి పాపారావుకు అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పదవి దక్కింది. రెంటచింతలకు చెందిన టిడిపి నాయకురాలు మంజులా రెడ్డికి ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ చైర్‌పర్సన్‌గా ఎంపిక చేశారు. నరసరావుపేటకు చెందిన గోనుగుంట్ల కోటేశ్వరరావుకు రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ పదవి దక్కింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మంగళగిరికి చెందిన జనసేన పార్టీ నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు నియమితులయ్యారు. పద్మశాలీయ కార్పొరేషన్ చైర్మన్‌గా నందం అబద్దయ్య, లిడ్ క్యాపు చైర్మన్‌గా పిల్లి మాణిక్యారావు అవకాశం కల్పించారు. టిటిడి బోర్డు సభ్యులుగా తమ్మిశెట్టి జానకీదేవిని నియమించారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ చైర్మన్‌గా సలగల రాజశేఖర్‌బాబు అవకాశం ఇచ్చారు. కూటమిలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఇంకా అనేక మంది పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. మూడు పార్టీల్లో సీనియర్‌లతో పాటు కొత్తగా వచ్చిన అనేక మంది నాయకులు కూడా రాష్ట్రస్థాయి పదవులు ఆశిస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 15 మందికి నామినేటెడ్ పోస్టులు దక్కాయి. కోవెలమూడి రవీంద్ర ఎమ్మెల్సీ ఆశించినా ఆయనకు ఏడాది కాలపరిమితితో మేయర్ పదవి తీసుకోవాలని సీనియర్ నేతలు సూచించారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో నూతన ఆవిష్కరణలకు అవకాశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించడంతో పాటు చిన్ననాటి నుంచి మెదడుకు పదును పెడితే భావి నిపుణులు అవుతారని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ అన్నారు. నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్-ఎస్ యూనిట్, సైన్స్ - హ్యూమనిటీస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా నూతన ఆవిష్కరణలకు ఆస్కారం ఉందని చెప్పారు. విజ్ఞాన దినోత్సవ థీమ్ 'వికసిత్ భారత్ కోసం విజ్ఞాన - ఉన్నతిలో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారత యువతకు సాధికారత' విషయం మనకు సమాజ సంక్షేమం కోసం జ్ఞానాన్ని పెంపొందించి ప్రతి ఒక్కరికి భాధ్యతను గుర్తు చేస్తుందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన నాదెండ్ల మండలం కనపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇస్సిరెడ్డి మోహనరెడ్డి వైజ్ఞానిక ప్రదర్శనశాలను సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. వికసిత్ భారత్ కోసం విద్యార్థులు సైన్స్ - ఇన్నోవేషన్ రంగంపై మక్కువను పెంచుకుని, నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని, తద్వారా సైన్స్, ఇన్నోవేషన్ రంగాల అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల రోజువారీ జీవితంలో ఉపయోగిస్తున్న ప్రతి ఒక్కటి సైన్స్ రంగంలో పరిశోధనల ద్వారానే సాధ్యం అయ్యిందన్నారు. కళాశాల సైన్స్ - హ్యూమనిటీస్ విభాగాధిపతి జి.కరుణాకరబాబు మాట్లాడుతూ వృత్తి నైపుణ్యం పెంచుకుంటే ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ప్రదర్శనలో ప్రతిభ చాటిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఎగ్జికూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా, ఎన్ఎస్ఎస్ పిఒ హెచ్ గంగాధరరావు, సైన్స్ - హ్యూమనిటీస్ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.



విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న యాజమాన్యం

బాలికల హక్కులపై ఐసిడిఎస్ కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : బాలికలు స్వేచ్ఛగా ఎదిగేలా వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసిడిఎస్ పిడి ఎం.ఉమాదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లావ్యాప్తంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి వన్‌స్టాప్ సెంటర్ నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నరసరావుపేటలోని సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థినిలచే మహాలక్ష్మీ నగర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన ఉమాదేవి మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 'బాల్యవివాహాల రహిత పల్నాడు జిల్లా సాధనకు అన్ని శాఖల సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. అంగన్‌వాడీ సేవతో పాటు వన్‌స్టాప్ సెంటర్ సేవలను, మహిళల కోసం శాఖాపరంగా అందించే సేవలను వివరించారు. కార్యక్రమంలో నోడెల్ అధికారి అరుణ సిడిపిఒ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు : యోగా చేయటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఐసిడిఎస్ సిడిపిఒ బి.అరుణ అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని ఆరోగ్యకరమైన, సంతోషకరమైన మహిళలు అంశాలలో భాగంగా పౌష్టిక ఆహారం, యోగాపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.ముప్పాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నవీన్ మాట్లాడుతూ శరీరం గ్రహించగలిగిన ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలని సూచించారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు అధికంగా తీసుకోవాలన్నారు. స్త్రీలలో వచ్చే గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ లను ముందుగానే పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఏ విధంగా గుర్తించవచ్చని తెలియజేశారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,టీకాల గురించి వివరించారు. అనంతరం యోగ శిక్షకులు లింగరాజు మాట్లాడుతూ యోగ చేయడం ద్వారా రోగాలు దరిచేరవన్నారు. అంగన్వాడి కార్యకర్తలతో కొన్ని యోగాసానాలు చేయించారు. ప్రతి ఒక్కరూ సూక్ష్మ వ్యాయాములు చేయటం ద్వారా ఆరోగ్యవంతంగా జీవించవచ్చన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు కె.చిన్నమ్మాయి, వి.శ్రీదేవి, కె.రాజ్యలక్ష్మి, షేక్ మస్తాన్ బి, ఆర్.పద్మజారాణి పాల్గొన్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.
सत्यमेव जयते
Goverment Of India

FORM NO. 17
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
R.P. No. 1256 of 2018 in OA No. 232 of 2013
Bank of Baroda, Laxmipuram Branch, Guntur.
Versus
M/s Siri Industries & Others

To
(CD 1) M/s. Siri Industries, D.No. 25-17-402, 6th Lane, Srinivasaraopeta, Guntur.
(CD 2) Miss Pasupuleti Sirisha, D/o Sri Ram Mohan Rao, D.No. 25-17-402, 6th Lane, Srinivasaraopeta, Guntur.
(CD 3) Smt. Ravulapati Rajya Lakshmi, W/o. Late Sri Satyaprasad, D.No. 22-2-10, Kothapet, Tenali, Guntur.
(CD4) Sri Suresh Panchariya, S/o Komal Kishore Panchariya, D.No. 24-8-30, Agraharam, Guntur.

Whereas in execution of Recovery Certificate dated **07.06.2022** in O.A.No.232 of 2013 for **Rs.43,20,401/-** with future interest **@ 14.75%** p.a. with monthly rests from 29.05.2013 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/Defendants above named, are hereby informed that on or after 15th day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTY - SCHEDULE

Property belongs to 3rd defendant - Smt.Ravulapati Rajya Lakshmi, W/o. Late Sri Satya Prasad. Site of an extent of 193.6 sq.yards or ac 0.04 cents situate in S.No.408/B, Narasaraopet, Guntur District and bounded as follows: **East:** Bazaar, **South:** Property of R.Subbaiah, **West:** Property of Ravulapati Narasimham, **North:** Property of N.Venkata Kotaiah and others.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 30th December 2024)

(B.N.S.V.S.K.BANGARRAJU).
Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam.

పారిశుధ్య కార్మికుడు గోపీకి నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పారిశుధ్య కార్మికుడు మేడా గోపి (32) మృతి చెందారు. గోపి సొంత గ్రామమైన కాజలో మంగళవారం నాడు అంత్య క్రియలు జరిగాయి. ఆయన భౌతిక కాయానికి రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం రవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజధాని లోని అనంతవరంలో గతంలో పారిశుధ్య కార్మికుడిగా, కార్మిక సంఘంలో చురుకుగా గోపి పనిచేశారని, ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు. అంత్యక్రియలలో అనంతవరం పారిశుధ్య కార్మికులు శేషయ్య, జోజి, మరియదాసు, వెంకటరమణ, కోటేశ్వరి, వెంకట శివకుమారి, తిరుపతమ్మ, సునీత, జయ భారతి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎం.రవి

గుంటూరు జిల్లా

బుధవారం 5 మార్చి 2025

కార్మికుని అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - తెనాలి

వెండి కార్మికుడు అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు కాకినాడ జిల్లాకు చెందిన 33 ఏళ్ల చలుమూరి వీరశంకర్ వెండి పనులు చేసుకుంటూ తెనాలి షరాఫ్ బజార్‌లో తన చెల్లి, బావలతో కలిసి ఉంటున్నాడు. సోమవారం ఉదయం ఇంటి నుండి వెళ్లిన అతను తిరిగి రాలేదు. తండ్రి గంగునాయుడు పోలీసులను మంగళవారం ఆశ్రయించగా వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేలం ప్రకటన

IN THE COURT OF THE PRL. JR. CIVIL JUDGE, TENALI

O.S. 129/2023 E.P. 73/2024

బిట్వీన్ :

శ్రీమతి కారుమూరు విజయలక్ష్మి... డిక్రీ హోల్డర్

ఎదిరి

తాడిచెట్టు @ తాడిచెట్టి శేషమ్మ .... జె.డి.ఆర్.

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని శ్రీ కోర్టువారు ది. 7-4-2025 తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో బహిరంగ వేలం జరుగును. కావున ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనవలసినదిగా తెలియేయటమైనది.

Schedule : Bapatla Dist. (Old Guntur District), Tsunduru Mandal, Manduru Village, Panchayat, Sy.No. 363-3, Door No. 5-28, RCC Roofed house in an extent of 176 Sq. yards of house site bounded by :

East : Yasam Rambabu Property

South : Tadichetty Rambabu Property

West : Grama Panchayat Road.

North : Canal

with in the above boundaries an extent of 176. Sq. yards of site with RCC roofed house therein 320 Sq.ft bearing Door No. 5-28.

వేలంతేది : 07-04-2025

ఫరదర్ హియరింగ్ : 15-4-2025

అమీనా విలువ : రూ.3,00,000/-

డిక్రీ హోల్డర్ విలువ : రూ.3,00,000/-

జెడిఆర్ విలువ : ఆస్తి విలువ పత్రములు దాఖలు చేయలేదు.

మార్కెట్ విలువ : రూ.7,58,400/-

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ వెల్లంకి విశ్వేశ్వర శాస్త్రి,
డిక్రీ హోల్డర్ తరఫు న్యాయవాది,
సెల్ : 7799300284.

Notice

IN THE COURT OF THE HON'BLE PRL.DIST.JUDGE::GUNTUR

T.O.P.No:1293/ 2023

Between:

Tripuraneni Lakshmi Kantamma,Rep.by her GPA Holder Sri Yalavarthi Radha Krishna... Petitioner

And

Lankothula Venkata Narasamma(Died)& Others. ... Respondents

To,

R-4: Sri Lankothula Venkateswara Rao,S/o.Late Siddaiah,R/o.Door No.4-5, Tadikonda (Vil& Md), Guntur Dist.

పై నెంబరు T.O.P. పిటీషనులో 4వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:19-03-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:19-032025

పాలడుగు వెంకటేశ్వర్లు,
పిటీషనరు తరఫు అడ్వకేట్,
12/2 అరండల్ పేట,గుంటూరు,
సెల్: 98491 27932

NOTICE

IN THE COURT OF THE V ADDL.DIST.JUDGE:: GUNTUR

M.V.O.P. No.1171/2023

Between:

Dayyala Sharada and Others....Petitioners

And

Shaik Shamshuddin and 2 Others .... Respondents

To,

R-3: Manne Savithri, W/o. Manne Narasimhulu, R/o. D. No. 2-43 Chaitanya Nagar, Near Shivalayam Temple, Patancheru Village, Medak District, Telangana State.

పై నెంబరు ఓ.పి.లోని పిటీషనర్లు యాక్సిడెంటుకు నష్టపరిహారం కోరుచూ దాఖలు చేసిన పిటీషనులో 3వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారాతెలియజేయమని ది.21-03-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30 ని.కు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:21-03-2025

కోమటినేని శ్రీనివాసరావు,
పిటీషనర్లు తరఫు న్యాయవాది,
గుంటూరు,సెల్: 9912345699

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR

DISPUTE No. 85 of 2022

Between:-

M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Station Road, Tenali .... Disputant

and

Mr. M Bala Subrahmanyam and Others .... Opponents

OPPONENT -10

Mr. Macherla Udaya Bhaskara Rao, S/o (late) M Hema Sundara Rao, D No. 14-9-27/2, 1st Line, Nethaji Nagar, Nidubrolu, Ponnuru Po & Mdl., Guntur Dist.

OPPONENT -11

Mr. Macherla Sankara Rao, S/o (late) M Hema Sundara Rao, D No. 2-19-2A, Adapavari Street, Near Bhashyam School, Nandulapet, Tenali Po & Mdl., Guntur Dist.

Whereas the above named Disputant filed the above Dispute against you and Opponent parties for recovery of a sum of Rs.12,46,325.00 and the above dispute stands posted to 11-03-2025 and you are hereby directed to appear before the Deputy Registrar of Chits, Guntur at 10.00 a.m. either personally of through an advocate and for your defence / objections. If you fail to attend the office of the Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparty asis on the material available.

(By order of the Deputy Registrar of Chits)

BMSD PRASAD
ADVOCATE, TENALI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR

DISPUTE No. 88 of 2022

Between:-

M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Station Road, Tenali ....Disputant

and

Mr. K Kondala Rao and Others ....Opponents

OPPONENT - 5

Ms. Kesaboyina Sukanya, W/o (late) K Anjaneyulu

Prop: M/s Sri Maruthi Sale & General Traders, D.No. 7-28-22/1, Opp: Ganganamma Temple, Tenali Po & Mdl., Guntur Dist.

Whereas the above named Disputant filed the above Dispute against you and Opponent parties for recovery of a sum of Rs.2,40,569.00 and the above dispute stands posted to 11-03-2025 and you are hereby directed to appear before the Deputy Registrar of Chits, Guntur at 10.00 a.m. either personally of through an advocate and for your defence / objections. If you fail to attend the office of the Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)

BMSD PRASAD
ADVOCATE, TENALI

వేలం ప్రకటన

మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఇ.పి నెం: 135/2018 ఇన్ ఒ.యస్ నెం:312/2015

బిట్వీన్ :

సంకా శివ హరి ప్రసాదరావు .... డిక్రీహోల్డర్

మరియు

తిరునగరి క్రిష్ణ కిషోర్ ....జడ్జిమెంట్ డెటార్

ఇ.పి దాఖలా దిగువ షెడ్యూలు ఆస్తిపై ఈ దావా తనఖా అప్పు ఎటువంటి ఎంక్రీలు లేవు. ఈ దావా బాకీ క్రింద పైలు జప్తు కాబడి, ఈ ఇ.పి బాకీ క్రింద దిగువ షెడ్యూలు ఆస్తి పై వారి కోర్టులో ది.19.3.2025 తేది ఉదయం గం॥ 10.30 ని॥లు నుండి పై కోర్టు వారి ఎదుట వేలం నిర్వహించబడును.కొనుగోలు చేయదలచిన వారు ది.19.3.2025న తేది జరుగు వేలం పాటలో కోర్టు వారి నిబంధనలకు లోబడి పాల్గొన వచ్చును. కావున యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ రిజిస్ట్రార్ ఇలాకా, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ పరిధి, నెహ్రూనగర్ వివర 3వ లైన్, గుంటూరు విలేజ్ పోర్షన్ డి.నెం:215, పట్టా డి.నెం: 424/1, మున్సిపల్ అసెస్మెంట్ నెం:1632401, డోర్ నెం:8-8-46 యం.9.45 సెంట్లులోని 97.1/9 చ.గ.లు నివేశన స్థలం లోని ఆర్.సి.సి బిల్డింగ్ కన్స్ట్రక్టెడ్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ ఫ్లోర్ మరియు 2వ అంతస్తు ఎసిసి రేకుల పోర్షన్ జె.డి.ఆర్ సంపూర్ణ సార్వత్రిక హక్కు భుక్తముతో సున్న ఆస్తికి హద్దులు:

తూర్పు: ఎ.నాంచారయ్య గారి ఆస్తి కాంపౌండు గోడ హద్దు అ.54.0లు దక్షిణం: గుంటూరు మున్సిపల్ రోడ్డుసైడ్ అ.16లు పడమర: వరద శేషగిరిరావు గారి స్థలం అ.54లు ఉత్తరం: శిఖా సత్యన్నారాయణ గారి ఆస్తి హద్దు అ.16లు

డి.హెచ్.ఆర్ వాల్యూ...............రూ.53,00,000/-

అమీనా వాల్యూ...................రూ.40,00,000/-

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు:- వడ్డే చంద్రశేఖర్,
బండి మోతీలాల్ అడ్వకేట్స్,
గుంటూరు,మొబైల్ నెం: 9849321599

మహారాజశ్రీ గౌరవనీయులైన మిర్యాలగూడ Vth అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి వారి కోర్టులో

ఎ.ఎస్.నెం. 43/2024

బిట్వీన్ :

అప్పీలెంట్స్ : 1. శ్రీ మోకమాటపు సీతారామయ్య (డైడ్)
2. శ్రీ మోకమాటపు కోటేశ్వరరావు

మరియు

రెస్పాండెంట్స్ :

1. శ్రీ మోకమాటపు కృష్ణయ్య అండ్ అదర్స్

పై నెంబర్ అప్పీల్ దావాలో శ్రీ మోకమాటపు సీతారామయ్య (డైడ్) 2. శ్రీ మోకమాటపు కోటేశ్వరరావు లకు మరియు శ్రీ మోకమాటపు కృష్ణయ్య అండ్ అదర్స్ సంబంధించి 1వ రెస్పాండెంట్ మోకమాటపు కృష్ణయ్య, 4వ రెస్పాండెంట్ మోకమాటపు పరమేశ్వరరావు, 5వ రెస్పాండెంట్ అన్ను ఇందిరమ్మ, 6వ రెస్పాండెంట్ పసుపులేటి కల్పన లు అను వార్లు వాయిదాలకు రాని కారణంగా కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీస్ ఆర్డర్ అయి ఉన్నందున సదరు దావా వాయిదా ది. 28-03-2025 సదరు రెస్పాండెంట్స్ స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ది. 28-03-2025 పై కోర్టులో ఉదయం 10:30 ని॥లకు హాజరు కావలెను. లేని యెడల సదరు గ్రంథము వారి పరోక్షములో తీర్పు చెప్పబడును. అని ఇందుమూలంగా పేపర్ పబ్లికేషన్ ఇవ్వడమైనది.

శ్రీ మాకా శ్రీనివాసరావు
తాడేపల్లిగూడెం న్యాయవాది
ది. 04-03-2025 ఫోన్ నెం. 98480 27853

GENERAL NOTICE

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE :: TENALI

I.P. NO. 4 /2025

BETWEEN:-

Damarla Harirama Krishna, Tenali ....Petitioner

Vs

1. Tammishetti Yesu Babu @ Babu, Tenali
2. Damarla Nageswara Rao, s/o koteswara Rao, Tenali
3. Bandanam Suresh, Tenali
4. Kouthavarapu Koteswara Rao, Jaggadiguntapalem
5. Polisetty Surendra Jaggadiguntapalem,
6. Kyitla Ramana, Tenali
7. Tadiparthi Sivakumar, s/o Mohan Rao, Tenali
8. Mancha Naga Mohan Rao, Ipurupalem
9. Chatrasi Subbarao s/o koteswara Rao, Valiveru
10. Kornepati Venkaia Subbarao s/o Venkata Ramaiah, valiveru
11. Konidala Rajkishore, Chinaravuru
12. Bommisetti Venkata Tirumala Rao, Burripalem. .... Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషనర్ తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తము ది 11-3-2025వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 ని॥ లకు మీరు స్వయంగా గాని, మీ తరఫు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడుననియావన్మందికి తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా : 11-3-2025.

ఎం.పి. భీమేశ్వర్,
పిటీషనర్ తరఫు అడ్వకేట్, తెనాలి
సెల్ నెం. 9133331157

మీడియాతో మాట్లాడుతున్న పారేపల్లి మహేష్

8న ఉమెన్స్ డే రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - మంగళగిరి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల ఎనిమిదో తేదీన మంగళగిరి లిటిల్ విలేజ్‌లో రాష్ట్ర వ్యాప్త మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లుగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ మంగళవారం మంగళగిరి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. ఈ సదస్సులో రాష్ట్ర మహిళా నాయకురాలు ఎస్ జయశ్రీ, పలువురు మహిళ ఉద్యమ నాయకురాలు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో జిల్లా మహిళా కన్వీనర్ కాగితాల స్వాతి గౌడ్, నాయకులు జి. జయలక్ష్మి, తిరువీధుల కిరణ్, జంజనం వర ప్రసాద్, దానా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు : చిల్లపల్లి

ప్రజాశక్తి - మంగళగిరి

మెరుగైన వైద్య సేవలను పేద ప్రజలకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ఎంఎస్ ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మంగళగిరి పట్టంలోని ఆటోనగర్ల గల ఏపీ ఎంఎస్ ఐడీసీ కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకురావాలని అన్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణ, అభివృద్ధి పనులపై సమీక్షించామని దేశానికి రోల్ మోడల్ గా ప్రభుత్వ ఆసుపత్రిలో నిలవాలని అన్నారు. ప్రతి జిల్లాలోని సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ లో అన్ని మందులను ఎల్లవేళలా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమీక్ష సమావేశంలో ఏపిఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ గిరిషా, ఏపిఎంఎస్ఐడిసి చీఫ్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు, జి.సుధాకర్ రెడ్డి, పి. హర్షవర్ధన్ రావు, అన్ని జిల్లాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఇ మెగా ఔట్‌రీచ్ కార్యక్రమం

ప్రజాశక్తి - తెనాలి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ మెగా ఔట్రీచ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్థానిక తాడిపోయిన వారి వీధి బ్రాంచ్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముంబయిలోని లార్డ్ కార్పోరేట్ వెర్టికల్, సెంట్రల్ ఆఫీస్ చీఫ్ జనరల్ మేనేజర్ బిజు వాసుదేవన్ సమక్షంలో జరిగింది. గుంటూరు రీజియన్ రీజినల్ హెడ్ ఎస్ జవహర్ స్వాగతం పలికారు. సమావేశానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెనాలి, పరిసర ప్రాంత ఖాతాదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజు వాసుదేవన్ మాట్లాడుతూ బ్యాంక్ వివిధ ఎంఎస్ఎంఈ పథకాలపై అవగాహన కల్పించారు. ఖాతాదారులు ఆర్థిక అవసరాల కోసం వాటిని ఉపయోగించుకోవాలని కోరారు. రుణాల సత్వర చెల్లింపు, క్రెడిట్ స్కోర్ యొక్క ప్రాముఖ్యతపై కూడా వివరించారు వివరించారు. ఎంఎస్ఎంఈ అవుట్ రీచ్ ప్రోగ్రామ్ ద్వారా రూ.3 కోట్ల విలువైన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు సిబ్బంది మార్కెటింగ్ టీం పాల్గొన్నారు.

చేబ్రోలు పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన అధ్యక్షునిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలు మండల పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గ సమావేశం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్, నూతన అధ్యక్షులుగా జి శ్రీనివాసరావును, జనరల్ సెక్రెటరీగా బి ప్రశాంతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ - 1 నుండి గ్రేడ్ - 6 వరకు వున్న 20 మందితో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సంఘం ఏర్పాటు చేసినట్లు తెలిపారు

బాల్యవివాహాలపై అవగాహన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించారు. మంగళవారం రూరల్ మండలం తేలప్రోలులో నిర్వహించిన కార్యక్రమంలో ఆరోగ్యవంతమైన మహిళ, సంతోషకరమైన మహిళ అనే కార్యక్రమాలపై అవగాహన కల్పించినట్లు సూపర్వైజర్ కె యామిని తెలిపారు. సమానత్వం సాధికారత అంశాలపై మహిళలతో చర్చించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారపు నియమాలు, బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు షేక్ రజియా, షేక్ సుఫియా బేగం, ఎ నాగరత్నం, షేక్ వహీదా పాల్గొన్నారు.

ఆరోగ్యానికి పౌష్టికాహారం అవసరం

ప్రజాశక్తి - తాడికొండ

శరీరక ఆరోగ్యానికి మంచి పౌష్టికాహారం అవసరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ కళావతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 1 నుండి 8 వరకు జరుగుతున్న భేటీ పడావో భేటీ బచావో వారోత్సవాలలో భాగంగా మంగళవారం హెల్ప్ వుమెన్ అండ్ హ్యాపీ ఉమెన్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను చదివించాలని బాల్య వివాహాలు చేయకూడదని తల్లులు, కిశోర బాలికలతో ప్రతిజ్ఞ, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ జరిగింది. అంగన్వాడీ కార్యకర్త ఎంవి సుబ్బాయమ్మ, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు

మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి కె.శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ మేరకు నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో వారు మంగళవారం సమీక్షించారు. వారోత్సవాల నిర్వహణ నోడల్ అధికారిగా ఐసిడిఎస్ పీడీ ఉమాదేవిని నియమించారు. 6న జిల్లాలోని మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీల నిర్వహిస్తామని, ఉద్యోగినులను తగిన రీతిలో గౌరవించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ మురళి, డిఎఫ్‌ఒ కృష్ణప్రియ, ఆర్డీఓ మధులత పాల్గొన్నారు.

తనిఖీలు చేస్తున్న ఎక్సైజ్ సిఐ సోమయ్య

సారా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు

ప్రజాశక్తి - నకరికల్లు

సారాను విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నరసరావుపేట ప్రోహిబిషన్ ఎక్సైజ్ సిఐ సోమయ్య తెలిపారు. నవోదయ కార్యక్రమంలో భాగంగా చేజర్ల తండాలో మంగళవారం స్థానికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సోమయ్య మాట్లాడుతూ సారా తయారీ, రవాణా, విక్రయిలు నేరమన్నారు. ఈ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సారా వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు. అనంతరం అనుమానిత ప్రదేశాల్లో తనిఖీలు చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ తారాలక్ష్మి, రత్తయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

పతక విజేత శ్యామ్‌కు సత్కారం

ప్రజాశక్తి - దుర్గి : పారా నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌గా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఇంజమూరి శ్యామ్ కుయంను ఎంఆర్‌పిఎస్ నాయకులు మంగళవారం సత్కరించారు. గత నెల 18న చెన్నైలో జరిగిన 23వ పారా నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్న ఇంజమూరి శ్యామ్ పురుషుల-44 కేటగిరి హైజంప్‌లో రజత పతకం సాధించాడు. మండల కేంద్రమైన దుర్గికి చెందిన శ్యామ్‌ను స్వగ్రామంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు సత్కరించగా పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కె.రమేష్ మాదిగ మాట్లాడుతూ పేద కుటుంబం నుండి ఎదిగిన శ్యామ్ భవిష్యత్‌లో మరెన్నో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు జి.శ్రీనివాసరావు మాదిగ మాట్లాడుతూ ఇలాంటి వారిని ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఐ.సంజయ్, ఆర్.మాణిక్యరావు, కె.అక్కులు, సాగర్, రమేష్, అమర్, బాబురావు, బుజ్జిబాబు, అనిల్, జీవన్, చిన్నోడు పాల్గొన్నారు.



వైద్యారోగ్య శాఖలో పని చేస్తున్నా మెటర్నిటీ సెలవుల్లేవు

- ప్రభుత్వంతో ఒప్పందాలపై జీవోలు జారీ చేయాలి
- ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి
- సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో రేపు ఆశాల ధర్నా

నరసరావుపేట, గణపవరంలో అధికారులకు వినతిపత్రాలు ఇస్తున్న ఆశా కార్యకర్తలు, యూనియన్ నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, చిలకలూరిపేట

ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గురువారం విజయవాడలోని ధర్నాచౌక్ వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా కార్యదర్శి డి.శివకుమారి పిలుపునిచ్చారు. నరసరావుపేటలోని జిల్లా ఆరోగ్య కేంద్రంలో అధికారులకు, చిలకలూరిపేట మండల పరిధిలోని గణపవరం, కావూరు, చిలకలూరిపేటల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం సమావేశాలు నిర్వహించారు. అనంతరం తాము ధర్నాలో పాల్గొంటున్నట్లు ఆయా ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు వినతి పత్రాలిచ్చారు. ఈ సందర్భంగా శివకుమారి మాట్లాడుతూ రాష్ట్రంలోని 45 వేల మందికి పైగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు అమలు చేయాలని, పనిభారం తగ్గించాలని, యాప్స్ పేరుతో వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. వేతనంతో కూడిన సెలవు, మెటర్నిటి లీవులు, రికార్డులు ఇవ్వాలని కోరారు. రిటైర్మెంట్ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, బీమా, మట్టి ఖర్చులు తదితర ఒప్పందాల జీవోను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏడాది క్రితం ఇచ్చిన హామీలకు అనుగుణంగా జీవోలు విడుదల చేయాలన్నారు. పని ఒత్తిడితో ఎంతోమంది ఆశా కార్యకర్తలు చనిపోతున్నారని, అయినా వారికి విశ్రాంతి కోసం సెలవులు మంజూరు చేయడం లేదని, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశాలకే మెటర్నిటీ లీవులు కరువయ్యాయని ఆవేదన వెలిబుచ్చారు. బీమా కంపెనీలకు ప్రభుత్వం ప్రీమియం చెల్లించని కారణంగా బీమా వర్తించడం లేదన్నారు. ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని ఏళ్ల తరబడి పోరాడుతున్నా పట్టించుకోవడం లేదని, ప్రభుత్వ ఉద్యోగులకు పెంచిన వయోపరిమితిని ఆశాలకు ఎందుకు వర్తింపజేయరని ప్రశ్నించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచుతామని, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 9 నెలలవుతున్నా హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరగడం, చాలీచాలని ఆదాయంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. హాస్పిటళ్లకు సర్వేలకు తిరగడానికి వేతనంతో సగం ఖర్చులవుతున్నాయని తెలిపారు. ఎఎన్‌ఎం శిక్షణ పొందిన ఆశాలకు పర్మినెంట్ పోస్టుల్లో ప్రాధాన్యమివ్వాలని, ఆరోగ్య రంగానికి బడ్జెట్లో నిధులు పెంచాలని కోరారు. ఈ అంశాలపై ధర్నా చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ధనలక్ష్మి, మెరినాభి, తలుపులమ్మ, పి.వెంకటేశ్వర్లు, సిలార్ మసూద్, పాల్గొన్నారు.

మొదటి సెమిస్టర్‌లో 'వాగ్దేవి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో నరసరావుపేట వాగ్దేవి డిగ్రీ కళాశాల బి.ఎస్.సి, బిసిఎ, బికాం విద్యా ర్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పట్టణ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ మంగళవారం తెలిపారు. బిసిఎ హానర్స్ (కంప్యూటర్ అప్లికేషన్స్) గ్రూపులో ఉషశ్రీ 550 మార్కులకు గాను 495, మృదుల 471, సిందూర 467, బిఎస్‌సి హానర్స్ (కంప్యూటర్ సైన్స్) గ్రూపులో కళ్యాణి 479, కోటేశ్వరమ్మ 476, విజయ రామరాజు 475, బికాం హానర్స్ (కంప్యూటర్ అప్లికేషన్స్) గ్రూపులో చందన 476, వసుంధర 472, శిరీష 465 దివ్య 465 మార్కులు సాధించారని వివరించారు. బిఎస్‌సి హానర్స్, బిసిఎ హానర్స్ అన్ని సబ్జెక్టుల్లో 93 శాతం, బికాం హానర్స్ అన్ని సబ్జెక్టుల్లో 90 శాతం పైగా ఉత్తీర్ణతతో నరసరావుపేట పట్టణ స్థాయిలో ప్రతమ స్థానంలో నిలిచారని కళాశాల సెక్రటరీ - కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు. ఉత్తమ మార్కులు సాదించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన అధ్యాపకులను కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వర రావు, ఎస్.సురేష్‌బాబు, పాశం కృష్ణారావు, ఐ.క్రిష్ణకిషోర్ అభినందించారు.

తొలి సెమిస్టర్‌లో 'కృష్ణవేణి' విద్యార్థినులకు ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సోమవారం విడుదల చేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ బిఎస్‌సి, బిసిఎ, బికాం (కంప్యూటర్స్) ఫలితాల్లో కృష్ణవేణి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు యూనివర్సిటీ స్థాయి మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ వై.శ్రీకాంత్ మంగళవారం తెలిపారు. బిఎస్‌సి (కంప్యూటర్ ఫిజిక్స్)లో 550 మార్కులకు తమ విద్యార్థిని గాను ఎ.సాయి పావని కామాక్షి 533, బిఎస్‌సి (కంప్యూటర్)లో మహాలక్ష్మి 519, బిసిఎలో టి.సౌమ్య 484 మార్కులు సాధించినట్లు తెలిపారు. అన్ని గ్రూపుల్లో అత్యధికంగా ఉత్తీర్ణత శాతం పెరిగిందన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ తమ విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని అభినందించారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి టి సురేఖ, క్యాంపస్ ఇన్‌ఛార్జి షేక్.సర్దార్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఎం నాయకులు సైదులుకు నివాళి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని ఫణిదంకు చెందిన సిపిఎం సీనియర్ నాయకులు షేక్ సైదులు వర్ధంతి సభ మంగళవారం జరిగింది. ఆయన చిత్రపటానికి షేక్ హుస్సేన్‌షా పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో సిపిఎం నిర్మాణానికి సైదులు ఎంతగానో కృషి చేశారని, వ్యవసాయ కార్మిక సంఘంలో చాలా చురుగ్గా పనిచేసి, కూలీల సమస్యల పరిష్కారానికి పాటుపడ్డారని చెప్పారు. ఆయన కుమారుడు షేక్ మహబూబ్ సుభానినీ పార్టీలో పని చేసేలా ప్రోత్సహించారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.పూర్ణచంద్రరావు, జాను, ఇబ్రహీం పాల్గొన్నారు.

ఘనంగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ అలవర్చుకుని అన్నింటిలో రాణించి తల్లిదండ్రులు, పాఠశాల కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని విద్యార్థులకు ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఉద్బోధించారు. నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవాలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటికి అనుగుణంగా సాధన చేస్తే విజయం లభిస్తుందన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తేనే తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక స్కూలు అభివృద్ధి సమర్ధవంతమైన యాజమాన్యంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులపైనా ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సూచించారు. స్కూల్ చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాశరావు మాట్లాడుతూ సమర్ధవంతమైన విద్యా బోధన ద్వారానే కుటుంబం, ప్రాంతాభివృద్ధి సాధ్యమని భావించామని, అందుకే అన్ని రంగాల్లో వెనుకబడిన పల్నాడు ప్రాంతం అభివృద్ధి చెందాలని కాంక్షిస్తూ ప్రశాంత వాతావరణంలో, అత్యాధునిక బోధన ప్రమాణాలతో, అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యనంది స్తున్నామని చెప్పారు. చదువుతోపాటు మంచి క్రీడా ప్రాంగణం, విశాలమైన ఏసీ తరగతి గదులలో డిజిటల్ విద్యా బోధన, స్విమ్మింగ్ పూల్, ప్రయోగశాలలు, యోగా, కరాటే, సంగీత వాయిద్యాలు ఇతర సౌకర్యాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచామని తెలిపారున. వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం, కరాటే, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కళాశాల డైరెక్టర్లు నాగోతు సబిత, పాతూరు చక్రధర్, ప్రిన్సిపల్ అల్పనా వునియాల్, ప్రముఖులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్లో పేదలపై భారాలు, కార్పొరేట్లకు వరాలు

నల్లమడ ఆధునికీకరణకు నిధులు కేటాయించాలి - పంటలకు మద్దతు ధరలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి -పెదనందిపాడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలపై భారాలు, కార్పొరేట్లకు వరాలు ఇచ్చినట్టుగా ఉందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. మంగళవారం సిపిఎం మండల శాఖ సమావేశం పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సభ్యులు దేవరకొండ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మీడియాతో రామారావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా రూ.3.22 లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టిందని, అందులో రెవెన్యూ లోటు రూ.33 వేల కోట్లు, ద్రవ్య లోటు రూ.79 వేల కోట్లు ఉందని తెలిపారు. ఈ లోటును ప్రజల మీద భారాలు వేసి వసూలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. పెట్టిన బడ్జెట్లో కూడా విద్య, వైద్యం, వ్యవసాయం వంటి వాటిల్లో గతం కంటే కేటాయింపులు తగ్గించారని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలలో తల్లికి వందనం, మహిళలకు నెలకు రూ.1500, నిరుద్యోగ భృతి నెలకు రూ.3000 ఇస్తామని చెప్పారని కానీ బడ్జెట్లో ప్రతిపాదనలు కూడా పెట్టలేదని తెలిపారు. అదే విధంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం గురించి ఊసే లేదన్నారు. మద్యం మీద ఆదాయాన్ని రూ.21 వేల కోట్ల నుండి రూ. 27 వేల కోట్లకు పెంచాలని ప్రతిపాదించారని, మద్యాన్ని నియంత్రించకుండా ఆదాయ వనరుగా చూడటం సమంజసం కాదన్నారు. బడ్జెట్లో వ్యవసాయానికి రూ.48,000 కోట్లు ప్రకటించినట్లు చూపిస్తున్నారని, ఆచరణలో ఎంతవరకు ఖర్చు పెడతారో చూడాలన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మంది రైతులు, 15 లక్షల మంది కౌలు రైతులు, మొత్తం 65 లక్షల మంది సాగుదారులు ఉన్నారని తెలిపారు. కౌలు రైతులకు రుణాలకు సంబంధించి రూ.13 వేల కోట్లు అవసరం అయితే రూ.6 వేల కోట్లు మాత్రమే కేటాయింపులు జరిపారని తెలిపారు. గత సంవత్సరం అన్నదాత సుఖీభవ పథకానికి రూ.13 వేల కోట్లు, ఈ సంవత్సరం పథకానికి రూ.13 వేల కోట్లు మొత్తం 26 వేల కోట్లు అవసరం కాగా, బడ్జెట్లో రూ.9400 కోట్లు మాత్రమే కేటాయింపులు జరిపారని తెలిపారు. మిర్చి, పొగాకు, శనగ ధరలు తగ్గి రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ధరల స్థిరీకరణ నిధికి రూ.300 కోట్లు మాత్రమే కేటాయింపులు జరిగిందని, రూ.3,000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మిర్చికి క్వింటాళ్కు రూ.20,000, పొగాకు రూ.15,000, శనగకు రూ. 7,000 మద్దతు ధరలకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గుంటూరు ఛానల్ పొడిగింపునకు రూ.400 కోట్లు అవసరం కాగా భూ సేకరణకు రూ.100 కోట్లు కేటాయించారని, వెంటనే పనులు మొదలుపెట్టి పూర్తి చేయాలని కోరారు. నల్లమడ వాగు ఆధునీకరణ పనులకు నిధులు కేటాయిస్తామని నాయకులు హామీలు ఇచ్చిన బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం సమంజసం కాదన్నారు. నల్లమడ వాగు ముంపు పరిధిలో, ఆరు నియోజకవర్గాల లోని, పది మండలాలలో 80 వేల ఎకరాలలో వ్యవసాయ సాగు మీద ప్రభావం చూపిస్తుందని తెలిపారు. ఇదిలా ఉంటే మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఏడు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. పెండింగ్లో ఉన్న జీతాలు, సరుకుల బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. పెరిగిన ధరల నేపథ్యంలో మెనూ ఛార్జీలు పెంచాలని, కనీస వేతనం నెలకు రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు జంపని రామారావు, అన్నల దాసు ఆశీర్వాదం, మర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

సెప్టిక్ ట్యాంకర్లు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సెప్టిక్ ట్యాంకర్లు తప్పనిసరిగా ఫీకల్ స్లెడ్జిని నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన ఫీకల్ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లోనే అన్లోడ్ చేయాలని నగర కమిషర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. రోడ్లపక్కన, డ్రైన్లలో వేస్తే భారీ అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు. మంగళవారం కమిషనర్ సుద్దపల్లి డొంకరోడ్లోని జిఎంసి ఎఫ్ఎస్టీపిని ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎఫ్ఎస్టీపి సామర్ధ్యం, ప్రతి రోజు వస్తున్న ట్రిప్పుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిఎంసి పరిధిలోని మల వ్యర్థాలను రోడ్ల పక్కన, డ్రైన్లలో వేయడం వలన ప్రజారోగ్యానికి ప్రమాదమని, అందుకు పరిష్కారంగా ఎఫ్ఎస్టీపిని నిర్మాణం చేశామన్నారు. సెప్టిక్ ట్యాంకర్ల యజమానులు తప్పనిసరిగా ఇళ్లల్లోని సెప్టిక్ ట్యాంక్ల నుండి తోడిన వ్యర్థాలను నగరపాలక సంస్థ ఎఫ్ఎస్టీపికే తీసుకొచ్చి ట్రీట్మెంట్ జరిగేలా సహకరించాలన్నారు. అలా కాకుండా రోడ్ల పక్కన, డ్రైన్లలో వేస్తే ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజారోగ్యం దష్ట్యా నగరపాలక సంస్థకు సహకరించాలన్నారు. పర్యటనలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ నాగభూషణం, ఏఈ రవి కిరణ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

12న మహా ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తాడికొండ

ఈనెల 12వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ వద్ద మహా ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు కోరారు. మంగళవారం తాడికొండలోని ఎస్ఐ కాలనీలో ఈ మేరకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై ఈ మహా ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వందరోజుల ఉపాధి పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పని దినాలు సంబరాలు పేస్లిప్ప పెండింగ్ వేతనాలు ఇవ్వాలని వలస కార్మికులకు ఉచితంగా రవాణా సౌకర్యం బియ్యం గ్యాస్ బండ అందించాలని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి రూ.12,000 నగదు, మూడు సెంట్లు స్థలం ఇంటి నిర్మాణానికి ఆరు లక్షలు నగదు, ప్రతి దళిత కాలనీకి రెండు ఎకరాలు స్మశాన స్థలం కేటాయించాలని అన్నారు. చదువుకున్న వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక డిగ్రీ,పీజీ చదివిన నిరుద్యోగులు ఆటో,భవన నిర్మాణ,ఉపాధి పనులకు వెళ్తున్నారని ఆయన అన్నారు. వలస కూలీలు పెద్ద ఎత్తున ప్రమాదాలలో చనిపోతుంటే కుటుంబాలు దిక్కులేని అనాధలుగా మారుతున్నాయని, వీరి సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఉపాధిని వ్యవసాయానికి అనుసంధానం చేసి పేదల పట్ట కొడు తుందని అన్నారు. పేదలు వందల కిలోమీటర్ల వలస పోతుంటే కూలీలు దొరకడం లేదని సంపన్నులు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.మన హక్కులు సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఈ డిమాండ్ల సాధన కోసం జరుగు మహాధర్నాలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు చింతల భాస్కర్ రావు, బాణావత్ భద్రయ్య పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

పట్టభద్రుల ఆశలు నెరవేరుస్తాం

ఎమ్మెల్సీ ఎన్నిక విజేత ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కూటమి అభ్యర్థులను అపూర్వ విజయాన్ని అందించిన పట్టభద్రుల ఆశలను ప్రభుత్వం నెరవేరుస్తుందని కృష్ణా, గుంటూరు జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా ఎన్నికయిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం గుంటూరు కలెక్టరేట్లో ఎన్నిక ధృవీకరణ పత్రంను కలెక్టర్ నాగలక్ష్మీ నుంచి తీసుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు జిల్లాల పరిధిలో 33 నియోజకవర్గాల్లో ప్రతి రౌండులోనూ తనకు ఆధి క్యత వచ్చిందన్నారు. తన ప్రత్యర్థులు తమపై చేస్తున్న ఆరోప ణలు సత్యదూరం అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గొప్ప విజయం పట్టభద్రులు తనకు కట్టబెట్టారన్నారు. మొత్తం 2,41,774 ఓట్లు పోలవ్వగా 10 శాతంకు పైగా ఓట్లు చెల్లలేదని లేదంటే తన ఆధిక్యత ఇంకా పెరిగేదన్నారు. 1,45,057 ఓట్లు వచ్చాయని తన ప్రత్యర్థి లక్ష్మణరావుకు 62,737 ఓట్లు వచ్చినట్టు తెలిపారు. గడచిన ఐదేళ్లలో రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టాలంటే పారిశ్రామి కవేత్తలు భయపడ్డారని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత క్రమంగా పెట్టుబడులు వస్తున్నాయని, తద్వారా రాష్ట్రంలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని వివరించారు. గత ప్రభుత్వం విశ్వవిద్యాల యాలను రాజకీయ కేంద్రాలుగా మార్చిందన్నారు. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడానికి కృషి చేస్తామన్నారు.

ఎడిసి అధికారులతో ప్రపంచ బ్యాంకు బృందం సమావేశం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంకు రుణంతో చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల నిర్మాణాలపై అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) అధికారులతో ప్రపంచబ్యాంకు బృందం సభ్యులు మంగళవారం సమావేశమయ్యారు. తాము రుణం మంజూరు చేస్తున్న ప్రాజెక్టు నిర్మాణాలపై ఏడీసీ ఛైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారధితో వారు చర్చిం చారు. అమరావతి నగరానికి తాగునీటి సరఫరా వ్యవస్థకు చేపడుతున్న ముఖ్యమైన మౌలిక సదుపాయాల రూపకల్పనపై అధికారుల నుంచి వివరాలడిగి తెలుసుకున్నారు. రాజధానిలో నివశించే ప్రజలకు తాగునీటి లభ్యతకు గల అవకాశాలతో పాటు లభ్యమయ్యే నీటిని శుద్ధి చేసి నగరం వ్యాప్తంగా పంపిణీ చేసే పద్ధతులపై ఏడీసీ అధికారులు దృశ్యమాధ్యమం ద్వారా బ్యాంకు ప్రతినిధులకు వివరించారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి టెండర్లు రూపొందించటం జరిగిం దని లక్ష్మీ పార్థ సారధి బ్యాంకు ప్రతినిధులకు స్పష్టం చేశారు. సమావేశంలో ప్రపంచ బ్యాంకు లీడ్ ట్రాన్స్ ఫోర్ట్ స్పెషలిస్ట్ గెరాల్డ్ పాల్ ఆలివియర్, సీనియర్ అర్బన్ స్పెషలిస్ట్ క్వింగ్యున్ షెన్, సీనియర్ వాటర్ అండ్ శానిటేషన్ స్పెషలిస్ట్ శ్రీనివాసరావు పొడిపిరెడ్డి,సేకరణ నిపుణుడు వేదమూర్తి, ఏడీసీ సూపరింటెండింగ్ ఇంజినీరు బి నరసింహమూర్తి, ఇన్ఫ్రాస్టక్చర్ ప్లానింగ్,డిజైన్ హెడ్ డాక్టర్ కె వి గణేష్ బాబు,ఎగ్జి క్యూటివ్ ఇంజినీర్ వి శ్రీనివాసరావు, సీనియర్ ఇన్ఫ్రా ప్లానర్ ఎ పవన్ కుమార్,సీనియర్ ఇన్ ఫ్రా ఇంజినీర్ అవ్వారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రపంచ బ్యాంకు బృందంతో చర్చిస్తున్న లక్ష్మీ పార్థ సారధి.ఎం

విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై చర్యలు తప్పవు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని వార్డు సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ, పని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగర కమిషనర్ మంగళవారం కమిషనర్ శ్యామలనగర్లోని 99, 100, 101, 102, 103, 104 వార్డు సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్లు తనిఖీ చేసి సచివాలయ కార్యదర్శుల హాజరు సక్రమంగా లేకపోవడం, పని వేళల్లో మూమెంట్ రిజిస్టర్లో నమోదు చేయకుండా వెళ్లటం గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుండి వార్డు సచివాలయాలు ఆకస్మిక తనిఖీలు చేస్తామని, కార్య దర్శులు ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించకుంటే చర్యలు తప్పవన్నారు. స్థానిక సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి సచివాలయం పరిధిలోనే చర్యలు తీసుకోవా లని, అప్పుడే సిబ్బంది స్థానికులకు సత్సంబంధాలు ఉంటాయన్నారు. అలాగే ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు సచివాలయంలో కార్యదర్శులు అందరూ అందుబాటులో ఉండాలని, ప్రజల నుండి అందే ఆర్జీలను తీసుకోవాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రజల సర్వీస్ రిక్వెస్ట్లు పెరగాలన్నారు. వివిధ ప్రభుత్వ సర్వీసులు, సర్వేలు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాల న్నారు. సచివాలయం పరిధిలో ఇంటి, కుళాయి పన్నులను నూరు శాతం వసూళ్లు చేయడంలో కార్యదర్శులు సంయుక్త కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కార్యదర్శి తమ విభాగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పర్యటనలో డిప్యూటీ కమిషనర్ పి.శ్రీనివాసరావు, నోడల్ అధికారి లీలారాణి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

రిజస్టర్లు తనిఖీ చేస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

ప్రజాసమస్యలపై రాజీలేని పోరు

వైసిపి సమావేశంలో ఎంపి వై.వి.సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి కోరారు. వైసిపి జిల్లా కార్యవర్గం తాడేపల్లిలోని ఒక ఫంక్షన్ హాలులో మంగళవారం జరిగింది. సమావేశానికి వైసిపి జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు అధ్యక్షత వహించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలటకు ఇచ్చిన అనేక హామీలను విస్మరించిందన్నారు. ప్రజల తరుపున హామీలు అమలు క్షేత్ర స్థాయిలో పోరాటాలు చేయాలని కోరారు. పార్టీ బలోపేతం కోసం నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై భవిష్యత్తులో చేపట్టాల్సిన నిరసనలపై చర్చించారు. సమావేశంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, వైసిపి జిల్లా నాయకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, దొంతిరెడ్డి వేమారెడ్డి, అంబటి మురళి కష్ణ, వనమా బాల వజ్ర బాబు బాలసాని కిరణ్ కుమార్, షేక్ నూరి ఫాతిమా, నిమ్మకాయల రాజు నారాయణ గారు, మస్తాన్ వలి మెట్టు వెంకటప్ప రెడ్డి, పానుగంటి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి

విద్యార్థులతో మాట్లాడుతున్న సుబ్బారావు

కస్తూరిబా స్కూల్‌ను సందర్శించిన వరద సుబ్బారావు

ప్రజాశక్తి - క్రోసూరు

మండల కేంద్రమైన క్రోసూరులోని కస్తూరిబా స్కూల్ ను సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ వరద సుబ్బారావు సందర్శించడం జరిగింది. పాఠశాల ఆవరణను, నాడు నేడు పనుల క్రింద చేపట్టిన లను పరిశీలించి త్వరలోనే నిర్మాణాన్ని పూర్తిచేసేం దుకు కృషి చేస్తామని తెలియజేశారు. 10వ తరగతి, ఇంటర్ విద్యార్థి ఎలతో సంభాషించటం జరిగింది. ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని భవిష్యత్తులో మంచి స్థానంలో నిలబడి తల్లిదండ్రులకు గురువులకు గుర్తింపును తీసుకొని వచ్చేలా కృషి చేయాలని తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సి హెచ్ ఇందిరా ప్రియదర్శిని, భోదనా సిచ్చింది పాల్గొన్నారు.

తనిఖీ నిర్వహిస్తున్న డాక్టర్ రామారావు

పశువులకు గాలికుంటు టీకాలు

ప్రజాశక్తి బెల్లంకొండ:

బెల్లంకొండ మండల కేంద్రంలో పల్నాడు జిల్లా పశు సంవర్ధక శాఖ డిడి డాక్టర్ రామారావు ఆధ్వర్యంలో మండ ల కేంద్రంలో పశువులకు గాలికుంటు టీకాలు, పశుగణన కార్యక్రమాలను తనిఖీ నిర్వహించారు. గాలికొంటు వ్యాధి టీకాలు మార్చ్1వ తారీకు నుండి 31 తారీకు వరకు పశు వులకు టీకాలు వేట జరుగుతుందని దీనిని పశుపోష కులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్య క్రమం లో బెల్లంకొండ పశు వైద్యులు డాక్టర్ జి బాలకృష్ణ రెడ్డి, అరుణ, దేవయ్య, భార్గవ్, నాగార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ జెన్ కో ఆధ్వర్యంలో జాతీయ భద్రతా వారోత్సవాలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

జాతీయ భద్రతా వారోత్సవాలను నాగార్జున సాగర్ కుడి జల విద్యుత్ కేంద్రం ఉద్యోగులు మంగళవారం ఘనం గా నిర్వహించారు. కుడి జలవిద్యుత్ కేంద్రం ఎగ్జి క్యూటివ్ ఇంజినీర్ సీహెచ్ అప్పాజీ మాట్లాడుతూ ప్రమా దాలను నివారించడానికి భద్రతను అనుసరించాలన్నారు. భద్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్క రూ కృషి చేయాలని సూచించారు. ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. అనం తరం మాక్‌డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ జెన్కో డిప్యూటీ ఈఈలు,ఏఈలు పాల్గొన్నారు.

సామూహిక ఎలుకల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

మండలంలోని మగాణి భూములున్న అన్ని గ్రామాల్లో సామూహిక ఎలుకల నిర్మూలనపై వ్యవసాయాధికారులు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరి పంటలో ఎలుకలు వలన కలిగే నష్టాలను రైతులకు వివరిం చారు. వరి పొలాల్లో బొరియలను గుర్తించటం, ఎలుకల నిర్మూలనకు ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందించే బ్రొమెడైయలిన్, నూకలు, శనగనూనెతో కలిపిన మిశ్రమ ప్యాకెట్లును బొరియల్లో వేయటం గురించి రైతులకు ప్రత్య క్షంగా చూపించారు. కార్యక్రమంలో జంగ మహేశ్వ రపురం శాస్త్రవేత్త డాక్టర్ సైదానాయక్, వ్యవ సాయాధికారి లక్ష్మా నాయక్, ఉద్యానశాఖ అధికారి సురేష్, ఏఈవో వర్మ, విహెచ్ఏలు కరుణానాయక్, భాను పాల్గొన్నారు.

విఓఏల తొలగింపు హామీకి తూట్లు

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామిలను విస్మరించిన వైనం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పొదుపు సంఘాల ఏర్పాటులో, గ్రామ ఐక్య సంఘాలకు ప్రభుత్వ పథకాలను చేర వేయటంలో, సంఘాల ద్వారా పేదరిక నిర్మూలన కృషిలో వివోఏలు కీలక పాత్రను పోషి స్తున్నారు. రాజకీయ పార్టీలకతీతగా గత 30 ఏళ్ల నుండి డిఆర్డీఏ, వెలుగులో పెరుగుతున్న రేట్లకు అనుగుణంగా జీతాలు పెరగక చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారు. అయితే ప్రభుత్వాలు మారినప్పుడల్లా వారి ఉద్యోగాలకు భద్రత లేకుండ పోతోంది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు స్కిం వర్కర్లపై, చిరుఉద్యోగ్యోకుల మెడప్పై కత్తి పెడుతున్నారు.వారిని వేధింపులకు గరి చేయటం, విధేల నుండి తొలగిస్తున్నారు.

గ్రామైక్య సంఘుల తీర్మా నం లేకుండానే తొలగింపులు...

వివోఏలు ప్రస్తుతం నెలకు రూ. ఎనిమిది వేలు గౌరవ వేతనం మాత్రమే తీసుకుంటు న్నారు. అది కూడా గ్రామ సమైక్యల ఖాతాలలో వేస్తే సమాఖ్య సభ్యులు తీర్మానం చేసి ఆ తరువాతనే వాటిని డ్రా చేసి ఇస్తారు. మండల పరిదిలో వివోఏలు మొత్తం 36గా వున్నారు. వీరిలో 10 మందిని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తొలగించి ఆ స్థానంలో కొత్తగా నియమించారు. అయితే విఓఎలను తొలగించాలంటే గ్రామ సమాఖ్య సంఘాలను సమా వేశ పరిచి తీర్మానం చేయాలి. కానీ అందుకు విరుద్ధంగా గ్రామాల్లో ఛోటామోటా నాయ కులు, కార్యకర్తలు, డిఆర్డీ ఎలు, ఎపిఎంలపై ఒత్తిడి చేస్తూ తొలగింపులు చేపడు తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఈ వివోఏలకు మూడేళ్ల కాల పరిమితి విధిస్తూ సర్క్యులర్ తెచ్చారు. సర్క్యులర్‌కు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు, ట్రేడ్ యూనియన్లు పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో తాత్కాలికంగా బ్రేక్ వేసి విఓఏలను రెన్యూవల్ చేసుకోవాలంటూ మెలిక పెట్టారు. అప్పటి నుండి రెన్యూ వల్ చేస్తూ వచ్చారు. 2024లో టిడిపి అధికారంలోకి వస్తే మూడేళ్ల కాల పరిమితిని రద్దు చేస్తామని, స్కీమ్ వర్కర్లను తొలగించేది లేదంటూ ఎన్నికల్లో హామీ నిచ్చారు. టిడి పి అధికారంలోకి వచ్చాక తొలగింపులకు తెర లేపారు. ఒక వైపు తొలగింపులులేవంటూనే మరోవైపు క్షేత్రస్థాయిలో తొలగింపులు చేశారు.

ఆధికారులకు తలనొప్పిగా మారిన తొల గింపులు

అధికార పార్టీకి చెందిన నాయకులు తొలగిస్తున్నారని ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో బాధితులు కలెక్టర్, డిఆర్డిఏ పిడీలకు విన్నవించుకుంటున్నారు. రాజకీయ నాయకులు ఆక్రమ తొలగింపులకు అడ్డుకట్టు వేయాలని వేడుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోతోందని వాపోతున్నారు. కరవ మంటే కప్పుకు కోపం వదల మంటే పాముకు కోపం అన్న చందంగా అధికారులు పరిస్థితి తయారైంది

మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ విఓఏల కుటుంబాలను రోడ్డున పడేస్తోంది. విఓఎలకు ఈ వయసులో వేరే ఉపాధి దొరకడం కష్టం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పరిమితి సర్క్యాలర్ రద్దు చేయాలి, కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని, రాజకీయ వేధింపులు, అక్రమతొలగింపులు ఆపాలని, ప్రధానంగా ఎవరి సొంత ఖాతాలలో వారి జీతాలు వేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కొత్తవారికి ఉపాధి చూపించాలే తప్ప ఎవరిని తొలిగించరాదని హెచ్.ఆర్.పాలసీని అమలు చేయాలని విఓఏలు కోరుతున్నారు.

సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి రెండురోజుల రాష్ట్రస్థాయి శిక్షణ

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8న బాపట్లలోని ఎక్స్ టెన్షన్ ట్రైనింగ్ సెంటర్‌లో మార్చి 5, 6 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ 'ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీలు' అనే అంశంపై నిర్వహిం చనున్న రెండు రోజుల రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేం దుకు పల్నాడు జిల్లా నుండి సత్తెనపల్లి మండలం నంది గామ గ్రామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, పంచాయతీ కార్యదర్శి చిలువూరి కృష్ణ ప్రసాద్ ఎంపిక అయినట్లు సత్తెన పల్లి ఎంపిడిఓ బండి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం వెల్లడిం చారు..ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఒక్కో జిల్లా నుండి ఎంపిక అయిన 26 మోడల్ ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటున్నారని ఎంపిడిఓ తెలిపారు.

సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం రాయవరం గ్రామంలో మిరప పంటలో చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతు లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అగ్రికల్చర్ రిసెర్చ్ స్టేషన్ జంగమేశ్వర పురం నుండి డాక్టర్ వి. సైదా నాయక్ సైంటిస్ట్ అండ్ హెడ్ హాజరై మిరపలో నల్ల తామర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.నల్ల తామ ర పురుగు తల్లి, పిల్ల పురుగులు పూత, ఆకు అడుగు బాగాన గుంపులుగా చేరి రసం పీల్చి నష్టాన్ని కలిగిస్తాయి దీనివలన ఆకులపై బొబ్బలు ఏర్పడి ఆకులు అంచులు పైకి ముడుచుకు పోతాయి పూతలు రాలిపోవుట జరుగుతుంది. ఉధతి ఎక్కువగా ఉన్నప్పుడు లేత ఆకులు ఎదగక చిన్నవిగా అవ టం మొక్కలు గిడసబారటం పూతలు పిందెలుగా మారక పోవడమే కాకుండా ఆకులు ఇటుక రంగులోకి మారుతాయి కాబట్టి దీని నివారణకు సామూహికంగా నీలి పసుపు రంగు జిగురు అట్టలు పొలంలో ఎకరానికి 20 చొప్పున అక్కడక్కడ అమర్చి పురుగు ఉధృతిని గమనిం చాలి. ప్రస్తుతం మిరపపంట కోతలు జరుగుతున్నాయి కోత అనంతరము మిరపకాయలను శిల్పాలిన్ పట్టలు పైనపోసి ఆరబెట్టుకోవాలి అవకాశం ఉన్నట్లయితే సోలార్ డ్రైయర్స్ వినియోగించుకోవాలని సూచించారు. కార్య క్రమంలో మాచర్ల ఉద్యాన అధికారి ఎన్.సురేష్ గ్రామ ఉద్యాన సహాయకురాలు శివబాయి, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర విధ్వంసం, దోపిడీ పునాదులపై లక్షల కోట్లకు జగన్ : చీఫ్ విప్ జీవీ

ప్రజాశకింత - వినుకొండ

అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్రాన్ని లూటీ చేసిన సంపదతో జగన్ లక్షల కోట్ల రూపాయలకు పడగలెత్తారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎన్నికల అఫిడవిట్ల ప్రకారమే 2004లో కేవలం రూ.2 కోట్ల ఆస్తులున్న వ్యక్తి ఇప్పుడు 50 కంపెనీ లకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎలా అధిపతి అయ్యా రని, ఇంత సంపద ఎలా వచ్చిందని ప్రశ్నించారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప మరో ధ్యాస లేకుండా సంపద సృష్టి ఊసు లేకుండా రాష్ట్రాన్ని దివాళా తీయించిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారాయన. రాష్ట్ర అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మంగళవారం తన ప్రసంగంలో ఈ మేరకు జగన్‌పై నిప్పులు చెరిగారు. 5ఏళ్ల వైకాపా పాలనలో పిల్లలు చదువుకోవడానికి కనీస వసతుల్లేకుండా చేశారని, బీసీ, ఎస్సీ హాస్టళ్ల ను గాలికి వదిలేశారన్న జీవీ జగన్ జల్సాలకు మాత్రం వందల వేల కోట్లు దుబారా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయబోతున్నాం. నదుల అనుసంధానం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలని వడివడిగా అడుగులు వేస్తున్నామన్నారు. తిరిగి దేశంలోనే వ్యవసా యాన్ని నంబర్-1 చేయాలని సీఎం చంద్రబాబు కషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో శాంతిభద్రత లు తిరిగి అదుపులోకి వచ్చాయని, ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ కల్పిస్తున్నారని తెలిపారు. లోకేష్ విద్యా మంత్రి అయ్యాక మళ్లీ నాణ్యమైన విద్యకు ప్రభుత్వ బడు లను కేరాఫ్‌గా మార్చాలని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జీవో 117 రద్దు చేసి ప్రభుత్వ బడులకు తిరిగి ప్రాణం ఇచ్చారన్నారు. టాప్-100 విశ్వవిద్యాలయాల్లో ఏపీ నుంచి కూడా ఉండాలని మంత్రి లోకేష్ ప్రయత్నం చేస్తున్నారని జీవీ ఆంజనేయులు తెలిపారు.

సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం

రైతులకు రసాయన మందును అందజేస్తున్న అధికారి

ప్రజాశక్తి నకరికల్లు

వరి పంటలో సామూహిక ఎలుకల నివారణ కార్య క్రమం మండలంలో దేచవరం గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మురళీ మాట్లాడుతూ 2024-25 సంవత్సరం రబీ పంటలో వరి సాగు చేస్తున్న పల్నాడు జిల్లాలోని అన్ని మండలాలలో 28 వేల హెక్టార్ల విస్తీర్ణంలో సామూహిక ఎలుకల నివారణా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం రూ.3.5లక్షల విలువగల 283కిలో బ్రహ్మోడయోలిన్ రసాయనిక మందును 100శాతం రాయితీపై రైతులకు అందజేయడం జరిగింది. ఎలుకలు వరి పంటను పిలక దశ నుండి చిరు పొట్ట దశలో ఎక్కువ నష్టం చేస్తాయని ఈ దశలో ఎలుకల నివారణ చేపట్టకపోతే ఎకరాకు 10 నుండి 30% పంట దిగుబడి ధాన్యం నష్టపోవాల్సి వస్తుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వనరుల కేంద్రం డి డి ఏ ,ఎం. శివకుమారి, జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయకర్త ఎం. నగేష్, పిడుగురాళ్ల సహాయ వ్యవ సాయ సంచాలకులు కష్ణదేవరాయ, మండల వ్యవసాయ శాఖ అధికారి దేవదాసు, ఎంపీఈవోలు కే రవిబాబు కే.హనుమంతరావు, వీఏ ఏ, సుభాని ఏఈఓ దిలీప్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న యువకులు

డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - వినుకొండ

గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం డిగ్రీ కళా శాల ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్య క్రమంలో కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థులు రక్తదా నం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, వినుకొండ ప్రభుత్వసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ అబ్దుల్ రజాక్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.శివ ఫణీంద్ర, రెడ్‌రిబ్బన్ క్లబ్ కోఆర్డి నేటర్ శ్రీ రామకిషోర్ బెహరా కళాశాల అధ్యాపక అధ్యా పకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న చిత్ర యూనిట్

"సంక్రాంతికి వస్తున్నాం" చిత్ర అర్ధశత దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని కీర్తి థియేటర్ కాంప్లెక్స్ నందు అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్ హీరోగా సంక్రాంతి పర్వదినానికి విడుదలైన "సంక్రాంతికి వస్తున్నాం" చిత్రం అర్ధ శత దినోత్సవ వేడుకలు విక్టరీ వెంకటేష్ అభిమాన సంఘం అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం సెక్రటరీ భువనగిరి సుబ్రహ్మణ్యం ను దశ్శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సంద ర్భంగా శివకుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన వచ్చిన "సంక్రాంతికి వస్తున్నాం" చిత్రం ఘన విజయం సాధించి రూ.303 కోట్లు వసూలు చేసి ఇండస్ట్రీ రికార్డులు తిరగ రాసింది అన్నారు. కార్యక్రమంలో థియేటర్ యాజ మాన్యం వి.సి.హెచ్. అయ్యప రెడ్డి, కౌన్సిలర్ బాష , ఎస్కే. దాదాసాహెబ్, పి.కరీముల్లా ఖాన్, వెంకటకష్ణ, జి వెంకి రెడ్డి, పి శంకర్, పున్నారావు, శ్రీను, కిషోర్, జి శివయ్య, స్వర్ణ, ఆంజనేయులు, రంగారెడ్డి, రత్నాకర్, చిట్టిబాబు, మోహన్ రావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - పెదనందిపాడు

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మండలంలోని ఏజెన్సీ నిర్వాహకులు కోరుతున్నారు. మంగళవారం తమ సమస్యలను ప్రజాశక్తి దృష్టికి తీసుకువచ్చారు. పెదనందిపాడులో మధ్యాహ్నం భోజనం ఏజెన్సీలు 54 ఉన్నాయి. అందులో జిల్లా పరిషత్ హై స్కూళ్ళు సంబంధించిన మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ఎనిమిది నెలలుగా జీతాలు వేయటంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయలు, గ్యాస్ ఇతర సరుకులకు సంబంధించిన బిల్లులు కూడా చెల్లించడం లేదని వాపోతున్నారు. బయట వడ్డీలకు అప్పులు తెచ్చి ఏజెన్సీలు నడుపుతూ, తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. హైస్కూల్ విద్యార్థులకు మెనూ ఛార్జీలు 8.56 రూపాయ లిస్తున్నారని పెరిగిన ధరల నేపథ్యంలో విద్యార్థికి 20 రూపాయలు ఇవ్వాలని కోరుతున్నారు. గత సంవత్సరం నుంచి రాగి జావకు సంబంధించిన బిల్లులు కూడా పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం నెలకు రూ.

భోజనం చేస్తున్న పిల్లలు (ఫైల్ ఫొటో)

3000లు జీతం ఇస్తున్నారని, కనీసం రూ.10వేలు ఇవ్వాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలకు సంబంధించిన విషయానికి వస్తే ఒక్కొక్క విద్యార్థికి రూ.5.96లు మెనూ చార్జీలు వస్తున్నారని తెలిపారు. ధరలు పెరిగిన నేపథ్యంలో విద్యార్థికి 15 రూపాయలు పెంచాలని కోరుతున్నారు. 5 నెలల నుంచి జీతాలు, బిల్లులు పడటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. 24 సంవత్సరాల నుంచి మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్నామని, ఇతర రంగాలతో పోలిస్తే తక్కువ వేతనాలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. పిఎఫ్, హెల్త్‌కార్డులు ఇవ్వాలని కోరుతున్నారు. వంటకి ప్రత్యేక దుస్తులు, రెండు కాటన్ చీరలు ప్రతి సంవత్సరం ఇవ్వాలన్నారు. మండలంలో కొన్ని గ్రామాలలో వంట గదులు లేక ఇబ్బందులు పడుతున్నామని, అటువంటి చోట్ల రవాణాకి అదనపు ఖర్చు అవుతుందని తెలిపారు. అన్నిచోట్ల గదులు నిర్మించే విధంగా చూడాలన్నారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే మధ్యాహ్న భోజన రంగంలో పని చేయలేమని తేల్చి చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

ధరలు పెరిగాయి... జీతాలూ పెంచాలి

- షేక్ షమీ, మధ్యాహ్న భోజన సంఘం మండల కార్యదర్శి

ధరలు పెరిగిన నేపథ్యంలో మెనూ ఛార్జీలు, జీతాలు పెంచాలి. కనీస వేతనం 10,000 అమలు చేయాలి. జీతాలు, సరుకుల బిల్లులు సమయానికి ఇవ్వకపోవ డం వల్ల వడ్డీలకు అప్పులు తెచ్చి నష్టపోతున్నామన్నారు.

పిఎఫ్, హెల్త్ కార్డులు ఇవ్వాలి

-మర్రి లక్ష్మి, మధ్యాహ్న భోజన సంఘం మండల అధ్యక్షురాలు

గత 24 సంవత్సరాల నుంచి మధ్యాహ్నం భోజన కార్మికులుగా పనిచేస్తున్నా . గొర్రె తోక బెత్తెడు అన్నట్లు జీతాలు పెరగడం లేదు. పిఎఫ్, హెల్త్ కార్డులు ఇవ్వాలి. పెరిగిన ధరల నేపథ్యంలో మెనూ చార్జీలు పెంచక పోతే మధ్యాహ్న భోజన రంగంలో కొనసాగలేము.

నెలల తరబడి బకాయిలు సరికాదు

దొప్పలపూడి రమేష్ బాబు, సిఐటియు నాయకులు

మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఇచ్చే కొద్దిపాటి వేతనాలు కూడా నెలల తరబడి బకాయిలు ఉంచటం సమంజసం కాదన్నారు. ఆందోళ నలు చేసినప్పుడు, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పుడు మాత్రం ఒకటి, రెండు నెలల జీతాలు వేస్తున్నారని, తర్వాత పట్టించుకోవడం లేదని విమర్శించారు. సక్రమంగా జీతాలు అందజేసి కార్మికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిఐటియు తరపున కోరుతున్నామన్నారు. లేనిపక్షంలో ఆందోళనలకు సిద్ధపడతామన్నారు.

శరవేగంగా మంచినీటి ట్యాంక్ నిర్మాణం

ప్రజాశక్తి - తుళ్లూరు

నిర్మాణంలో ఉన్న మంచినీటి ట్యాంక్

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. రూ40లక్షల వ్యయంతో ట్యాంక్ నిర్మాణం జరుగు తోంది.స్థానిక వడ్డెర కాలనీ వద్ద నిర్మాణ పనులు జరుగుతున్నాయి. గ్రామంలో ఇప్పటికే రెండు మంచినీటి ట్యాంక్‌లు ఉండగా ఒక ట్యాంక్ శిథిలావస్థకు చేరింది. దీంతో అదనంగా మరో ట్యాంక్ నిర్మిస్తున్నారు.కృష్ణా నది నుంచి నీటిని పైపులైన్ల ద్వారా ట్యాంకులకు నింపి సరఫరా చేస్తున్నారు. రాజధాని నిర్మాణం నేపథ్యంలో కార్మికులు, ఉద్యోగులు, ఇతరులు వచ్చే అవకాశం ఉండడంతో తాగు నీటి అవసరాలు తీర్చేందుకు అదనంగా ట్యాంక్ నిర్మాణం అవసరమైందని అధికారులు చెబుతున్నారు. ట్యాంక్ నిర్మాణం పూర్తయ్యి వినియోగంలోకి వస్తే తాగునీటి సరఫరా వ్యవస్థ మరింత మెరుగవుతుందని అంటున్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్లో ఆశాడే

ప్రజాశక్తి తెనాలి

స్థానిక నందుల పేట అర్బన్ హెల్త్ సెంటర్లో మంగళవారం ఆశ డే నిర్వహించారు. హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ గర్భిణీలు విధిగా తమ వివరాలను అర్బన్ హెల్త్ సెంటర్లలో, అంగన్వాడీ కేంద్రాలలో నమోదు చేసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ప్రధాన విధిగా చెప్పారు. వైద్యుల సూచనల మేరకు వారికి క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా అందించాలని ఆశా కార్యకర్తలకు ఆరోగ్య సిబ్బందికి ఆమె తెలియజేశారు. డిపిఎమ్ఓ జంగం శ్యామ్ మాట్లాడుతూ కుష్టును సత్వరమే గుర్తించి వారికి చికిత్స అందించాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఏ బాలచంద్రమౌళి, చింతల ప్రసన్న, పుష్పలత, తులసి, సుమతి, భువనేశ్వరి, అక్కమ్మ, జంషద్ బేగం, కొండమ్మ, నాగేశ్వరమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల భద్రత ... ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి - తుళ్లూరు

కార్మికుల భద్రత... ప్రతి ఒక్కరి బాధ్యత అని అదనపు కమిషనర్లు మల్లారపు నవీన్, సూర్యసాయి ప్రవీణ్‌చంద్ అన్నారు. 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు విజయవాడలోని సిఆర్‌డిఏ కార్యాలయంలో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కమిషనర్ కె. కన్నబాబు ఆదేశాల మేరకు కార్యాలయంలోని హెచ్ఎస్ (ఆక్యుపేషన్స్ హెల్త్ అండ్ సేఫ్టీ) విభాగం ఈ వారోత్సవాలను జరుపుతోంది. ఈ సందర్భంగా భద్రత, ఆరోగ్య వారోత్సవాలకు సంబంధించిన పతాకాన్ని ఆఫీసు ఆవరణలో అదనపు కమిషనర్లు ఎగురవేశారు. అనంతరం ఉద్యోగులతో జాతీయ వారోత్సవాల లక్ష్యాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మల్లారపు నవీన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అమరావతి నగర నిర్మాణం కోసం వేలాదిమంది కార్మికులు వలస వస్తారనీ, వారికి సంబంధించిన భద్రత, ఆరోగ్యం సిఆర్‌డిఏ బాధ్యతని అన్నారు. కార్మికుల ఆరోగ్యం,భద్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటే అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం సులువు అవుతుందని తెలిపారు. జి సూర్యసాయి ప్రవీణ్‌చంద్ మాట్లాడుతూ, నేడు చాలా చోట్ల పరిశ్రమల్లో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుకు సరైన అవగాహన,జాగ్రత్త లేకపోవడమే కారణమని అన్నారు. మనం పని చేసే చోట ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో సిబ్బంది కోసం క్విజ్, నినాదాల పోటీలు, ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ వంటివి నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అనంతరం అదనపు కమిషనర్లు కార్యాలయంలో రక్తదానం చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వల్లభనేని శ్రీనివాస్, జాయింట్ డైరెక్టర్లు అజయ్, రామరాజు, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ చక్రధర్, సీనియర్ ఓహెచ్ఎస్ స్పెషలిస్టులు షేక్ తమీజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని డోకిపర్రు జోసిల్ కంపెనీలో 54వ జాతీయ భద్రత వారోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈనెల 4 నుండి 10వ తేదీ వరకు వారోత్సవాలు జరగనున్నాయి. కంపెనీ డీజీఎం ఫైనాన్స్ కోట రఘురాం భద్రత వారోత్సవాల జెండా ఎగరవేసి భద్రతా ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులు సిబ్బంది తమ విధులలో ఎప్పటికప్పుడు భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. పనిలో నిగమగ్నమైనప్పుడు నిర్లక్ష్య స్వభావం ఉండకూడదని తెలిపారు. వారం రోజులపాటు కంపెనీలో జరిగే భద్రతా వారోత్సవాలలో భద్రత అనే అంశంపై ప్రత్యేక క్విజ్ పోటీలు చేపట్టినట్లు తెలిపారు. వ్యాసరచన పోటీలు, మహిళలకు వంటింట్లో సిలిండర్ వినియోగంపై తీసుకునే భద్రత అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.విద్యార్థులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా భద్రత అంశాలపై ప్రత్యేక అవగాహనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ అడ్వైజర్స్ రామినేని బెనర్జీ బాబు, యడ్లపాటి భాను ప్రసాద్, కంపెనీలో పలు విభాగాల మేనేజర్లు సూపర్వైజర్లు ఇంజనీర్లు పాల్గొన్నారు.



శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి చేబ్రోలు : శ్రీకృష్ణ మందిరం నిర్మాణానికి మండల టిడిపి ఆధ్వర్యంలో రూ. లక్ష విరాళం అందజేశారు. చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామంలో కొత్తగా నిర్మాణం చేస్తున్న శ్రీ కృష్ణ మందిరం నిర్మాణానికి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర సహకారంతో చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రూ.లక్షలు విరాళంగా మందిర నిర్మాణ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు మైలా వెంకట రామరాజు , మండల ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మినారాయణ , రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వీరంకి రంగారావు పాల్గొన్నారు.

గుండవరంలో ఆరోగ్యమే ఆనందం

ప్రజాశక్తి చేబ్రోలు : మహిళల ఆరోగ్యమే ఆనదం. ఈనెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవము కార్యక్రమం పురస్కరించుకొని మంగళవారం గుండవరం గ్రామంలో మహిళల ఆరోగ్యమే ఆనందం అనే కార్యక్రమాన్ని నిర్వహించామని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రేమలత తెలిపారు. కార్యక్రమంలో చిరుధాన్యాలు లేదా తృణ ధాన్యాలు ప్రదర్శించి వీటితో మహిళల ఆరోగ్యం ఆనందం గురించి అవగాహన కల్పించారు. పోషణ, యోగా కార్యక్రమాలు నిర్వహించి వాటి గురించి గురించి అవగాహన కల్పించామన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న సుబ్బరత్తమ్మ

గ్రంథాలయాన్ని సందర్శించిన సుబ్బరత్తమ్మ

ప్రజాశక్తి- తాడేపల్లి

జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సుబ్బరత్తమ్మ మంగళవారం తాడేపల్లిలోని జిల్లా గ్రంథాలయన్ని సందర్శించారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలని గ్రంథాలయ అధికారికి సూచించారు. తాడేపల్లి గ్రందాలయం పనితీరు పట్ల అభినందనలు తెలిపారు. గ్రంథాలయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక గ్రంథాల అధికారి ఎస్.కె.నాగూర్ భాష పాల్గొన్నారు.

దీక్షల్లో కూర్చున్న కార్మికులు

91 రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశ క్తి - తాడేపల్లి

న్యాయమైన తమ డిమాండ్లు సాధన కోసం కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 91వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో కె హగ్గయ్య, వై సాంబశివరావు, ఇజ్రాయిల్, ఎం గురవయ్య, ఎస్కే కాసిం, సుబ్బారావు కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సమస్య పరిష్కారం ముందుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, ఆర్ శివ, ఎస్ కే జానీ, అంకయ్య, శారద, రమాదేవి, సారమ్మ, దుర్గ భవాని, సామ్రాజ్యం, శివ మ్మ, లక్ష్మి, రమణ పాల్గొన్నారు.

డాక్టర్ మానస మంజరికి వినతిపత్రం ఇస్తున్న ఆశాలు

'చలో విజయవాడ'కు తరలిరండి

ప్రజాశ క్తి - తాడేపల్లి

తమ డిమాండ్ల సాధన కోసం ఈనెల ఆరో తేదీ చలో విజయవాడకు తరలిరావాలని ఆశ వర్కర్ల యూనియన్ సిఐటియు తాడేపల్లి నాయకులు సిహెచ్ సుగుణ, వేముల రేణుక పిలుపునిచ్చారు. మంగళవారం ప్రకాష్‌నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన వైద్యులు డాక్టర్ మానస మంజరి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసుకున్న ఒప్పందాలకు అనుగుణంగా ప్రస్తుత ప్రభుత్వం జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆశవర్కర్లకు రూ.2 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అర్హులైన వారందరికీ ఏఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయడంతో పాటు, సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్యామల, భార తి, విజయలక్ష్మి, కెన్యా జ్యోతి, జయలక్ష్మి, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

ఊబకాయం పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఉబకాయం, అధిక బరువు కేవలం సౌందర్య సమస్య మాత్రమే కాదని గణనీయమైన ఆరోగ్య సమస్యని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు హెచ్చరిస్తున్నాయని ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ వివి రామకుమార్ అన్నారు. వరల్డ్ ఓబిసిటీ డే సందర్భంగా స్థానిక కొత్తపేట ఎస్వీఆర్ షుగర్ హాస్పిటల్‌లో అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ కుమార్ మాట్లాడుతూ అధిక బరువు, ఒబెసిటీ వల్ల షుగర్ వ్యాధిగ్రస్తులు ఇతర అనారోగ్యాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వెంటనే సంబంధిత వైద్యులు సంప్రదించాలన్నారు. అధిక బరువు ఉన్నవారు కనీసం ఐదు నుండి 10 శాతం బరువు తగ్గటం వల్ల సిస్టోలిక్ రక్తపోటు, డయా స్టోలిక్ రక్తపోటు తగ్గుతాయన్నారు. అంతేకాకుండా టైప్ టు డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవడంతోపాటు అధిక సాంద్రత కలిగిన లిపో ప్రోటీన్ హెచ్‌డిఎల్ కొలెస్ట్రాల్ మెరుగుపడుతుందన్నారు. అదేవిధంగా మెరుగైన ఇన్సులిన్ నిరోధకత మెరుగవుతుందని చెప్పారు. కేవలం అధిక బరువు ఉన్న డయాబెటిక్ రోగులు ఐదు శాతం బరువు తగ్గటం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంతోపాటు రక్తం గడ్డం కట్టడం కష్టతరం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కమల రామ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది, షుగర్ వ్యాధి బాధితులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ రామ్‌కుమార్

వ్యక్తిత్వ వికాసంపై స్టెప్ ఆధ్వర్యంలో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఆంజనేయ పేటలోని నియోవిజన్ స్కూల్లో విద్యార్థులకు మంగళవారం యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం, కెరీర్ మార్గదర్శకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు స్కూల్ ప్రిన్సిపాల్ వి.అంజిరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా కెరీర్ కౌన్సెలింగ్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ యస్.అయ్యప్ప పాల్గొని మాట్లాడారు. వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్, నాయకత్వ లక్షణాల గురించి వివరించారు. విద్యార్థులు గొప్ప లక్ష్యాలను దృఢంగా సంకల్పించుకొని వాటిని సాధించటానికి కృషి చేస్తే జీవితంలో వారు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను మేల్కొలిపి వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. స్టెప్ మేనేజర్ బి.రాధిక మాట్లాడుతూ స్టెప్ యువత కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఉన్నత విద్య, ఉద్యోగావకాశాల గురించి తెలియజేశారు.కార్యక్రమంలో స్టెప్ సిబ్బంది యస్.శివ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అయ్యప్ప

ఫైనాన్షియల్ ప్లానింగ్‌పై వర్సిటీలో 13న సెమినార్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

పీజీ డిపార్ట్మెంట్ ఆఫ్ లీగల్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ ఫైనాన్షియల్ ప్లానింగ్ అండ్ సెక్యూరిటీస్ మార్కెట్‌పై సెబి అధికారులచే సెమినార్ నిర్వహిస్తున్నట్లు డిపార్ట్మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎల్. జయశ్రీ తెలిపారు. ఈ మేరకు బ్రోచర్ ను ఇన్చార్జి వీసి ఆచార్య కె. గంగాధర రావు మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని న్యాయ విద్యార్థులతో పాటు కామర్స్ విద్యార్థులు కూడా ఉపయోగించుకుంటే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. ఈ సదస్సులో సెబి తరపున నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ డిప్యూటీ మేనేజర్ గుంటూరు రవిరాజా క్యాపిటల్ మార్కెట్ తో పాటు మార్కెట్ లో జరిగే వివిధ రకాల మోసాలపై అవగాహన కల్పించి హాజరైన విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేస్తారు. జయశ్రీ మాట్లాడుతూ సదస్సులో పాల్గొనే విద్యార్థులు తమ పేర్లను మార్చి 10వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకుంటే వారికి ప్రాధాన్యతనిచ్చి సర్టిఫికెట్లను జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలోడాక్టర్ పి.వి. రమణ, డాక్టర్ నూతక్కి సతీష్, డాక్టర్ ఎస్ .చంద్రశేఖర్, డాక్టర్ చెన్నం సురేష్, డాక్టర్ బి. శివరాం, డాక్టర్ జి. సతీష్ కుమార్, బివి చెన్నారావు, పర్చూరు కుమారి, డాక్టర్ జ్యోతి సంపూర్ణ, అభిలాష్ గోపీనాథన్ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు విస్తృతంగా చేపట్టాలి

విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ కిలారు పూర్ణచంద్రరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వ్యవసాయ రంగంలో ఆర్థికాభివృద్ధి సాధించేందుకు రైతులకు విలువైన సలహాలు, సూచనలు చేయాలని, విస్తృతంగా భూసార పరీక్షల ఆధారంగా సాగు చేపట్టేలా రైతులలో చైతన్యం నింపాలని విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ కిలారు పూర్ణచంద్రరావు అన్నారు. రాష్ట్రీయ కృషి వికాస యోజనలో భాగంగా ఆయన ఆధ్వర్యంలో మంగళ వారం నరసరావుపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ ను, భూసార పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్ లోని పరికరాల పనితీరు, అగ్రి ల్యాబ్‌కు వచ్చిన ఎరువులు, విత్తనాలు శాంపిల్స్‌కు సంభందించిన రికార్డులను, భూసార పరిక్ష కేంద్రానికి వచ్చిన మట్టి నమూనా రికార్డులను విశ్లేషణ ఫలితాలను పరిశిలించారు. ఈ తనిఖిలో జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ ఏడిఏ సిహెచ్.రవి కుమార్, నరసరావుపేట ఏడిఏ పి.మస్తానమ్మ, ఎంఎఒ వి.నరేంద్ర బాబు, జూనియర్ ఎనాలిస్ట్ జి. వెంకటేశ్వర్లు, పి. గోపిరెడ్డి, భూసార పరిక్ష కేంద్రం ఏఇఒ కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

భూసార పరీక్ష కేంద్రంలో వసతుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకుంటున్న విశ్రాంత ప్రొఫెసర్ పూర్ణచంద్రరావు

పన్ను బకాయిలు చెల్లించకుంటే ఆస్తులు సీజ్ : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు : నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన మొండి బకాయిలు ఈనెల 10వ తేదీలోగా చెల్లించాలని లేని యెడల బకాయిదారుల ఆస్తుల సీజ్ చేయటమే కాకుండా, వారి వివరాలను బహిరంగ ప్రదేశాలలో ప్రచురించుట జరుగు తుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం కమిషనర్ రెవెన్యూ వసూళ్ళపై డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. దీర్ఘకాలికంగా, మొండి బకాయిలున్న యజమానులకు పన్ను చెల్లింపునకు ఈనెల 10వ తేదీ వరకే గడువు ఉందని, కావున బకాయిలను, ప్రస్తుత సంవత్సరపు పన్నును వెంటనే చెల్లించాలని, లేనిచో 11వతేదీ నుండి బకాయిదారుల ఆస్తులను సీజ్ చేయుట జరుగుతుందన్నారు. సమావేశంలో తొలుత ఆర్ఐలు, ఇన్‌స్పెక్టర్ల వారీగా రెవెన్యూ వసూళ్లపై సమీక్షించారు. అధిక మొత్తంలో బకాయిలు ఉండటం గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024-2025 ఆర్థిక సంవత్సరం చివరికి వస్తున్నప్పటికీ, ప్రస్తుత ఏడాది బకాయిలే కాకుండా, దీర్ఘకాలిక బకాయిలు ఉండటంపై డిప్యూటి కమిషనర్ అధికారి స్థాయిలో పన్ను వసూళ్ళకు హాజరై బకాయిలు వసూళ్లు చేయాలని ఆదేశించారు. బకాయిదారులు చెల్లించే దాకా వేచి చూడాల్సిన అవసరం లేదన్నారు. అధికారులు బందాలుగా ఏర్పడి, బకాయిదారుల ఆస్తులను సీజ్ చేయాలని, నీటి కుళాయిలను, డ్రైన్ కనెక్షన్లు, అత్యవసర సేవలు నిలిపుదల చేయాలన్నారు. అప్పటికి స్పందించకపోతే ఆస్తుల జప్తుకు నోటీసు జారీ చేయాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమిషనర్లు డి. శ్రీనివాసరావు, సి. హెచ్ శ్రీనివాసరావు, టి. వెంకటకృష్ణయ్య, ఆర్ఒఐలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్

టిజెపిఎస్‌లో యూత్ పార్లమెంట్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలను టిజెపిఎస్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండంట్ కె.వి.బ్రహ్మం పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో యూత్ పార్లమెంట్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని, యువత మేధాశక్తిని ఉపయోగించి ప్రపంచంలోకెల్లా మన దేశాన్ని ప్రథమ స్థానంలో ఉండే విధంగా చేయాలని, యూత్ పార్లమెంట్ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి మాట్లాడుతూ జిల్లా నోడల్ అధికారిగా ఎన్ఎస్ఎస్ నిర్వహణ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్, జిల్లా యూత్ అధికారి కిరణ్మయి దేవిరెడ్డిని ప్రభుత్వం నియమించినట్లు చెప్పారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల నుండి 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎవరైనా ఈయూత్ పార్లమెంట్ పోటీలలో పాల్గొనవచ్చుని, ముందుగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మై భారత్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, తరువాత ఒక్క నిమిషం నిడివి కలిగిన 'వాట్ డస్ వికసిత్ భారత్ మీన్ టూ యూ' అనే అంశంపై వీడియో చేసి మార్చి 9న అర్ధరాత్రి 11-59 గంటల సమయంలోగా మైభారత్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలన్నారు. వీళ్లందరినీ స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయికి ఎంపికలు ఉంటాయన్నారు. ఐదు జిల్లాల నుండి ఎంపికైన వారికి టిజెపిఎస్ కళాశాల, గుంటూరులో 150 విద్యార్థులకు పోటీ ఉంటుందని తెలిపారు. ఈ జిల్లా స్థాయిలో 'వన్ నేషన్, వన్ ఎలక్షన్ : పేవింగ్ ది వే ఫర్ వికసిత్ భారత్' అనే అంశంపై 3 నిముషాలు మాట్లాడాలన్నారు. కావున ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని యువత వినియోగించుకోవాలని కోరారు. అదనపు వివరాల కోసం డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్ (9849854221), కిరణ్మయి దేవిరెడ్డి (9177753393) నంబర్లలో సంప్రదించాలన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టిజెపిఎస్ కాలేజి సెక్రెటరీ తదితరులు

చలపతిలో పోస్టర్ ప్రజంటేషన్ ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ వారి ఆధ్వర్యంలో పోస్టర్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఒక పరిశోధనా ప్రాజెక్ట్ గురించి సంక్షిప్తమైన సమాచారం, డేటా గ్రాఫ్ చిత్రాలు, వివరణతో కడిన పోస్టర్లను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ విధానం ద్వారా ఎక్కువ మందికి ఒకే సమయంలో తమ అంశాన్ని పరిచయటం చేయటానికి సులభంగా ఉంటుందన్నారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలలో ఎక్కువ ఆసక్తి చూపాలన్నారు. పోస్టర్ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించారు. కళాశాల సెక్రెటరీ వై.సుజిత్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఇటువంటి కార్యక్రమాలకు విద్యార్థులకు చాలా ముఖ్యమని, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాధిపతి జె.భార్గవ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ శ్రీనివాసరావు, తదితరులు

పొగాకు బోర్డు ఈడీకి పెన్షనర్స్ అసోసియేషన్ సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు

పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సుదీర్ఘకాలం ఏడున్నర సంవత్సరాలు సేవలు అందించి , ఉత్తరాఖండ్ రాష్ట్రానికి వెళుతున్న సందర్భంగా డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబును బోర్డు పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు బి.ఎస్.మిత్ర మాట్లాడుతూ అద్దంకి శ్రీధర్‌బాబు పొగాకు పరిశ్రమకు చేసిన సేవలు అసమానవైనవని అన్నారు. రైతులు, వ్యాపారులు, ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అద్దంకి శ్రీధర్‌బాబును సన్మానిస్తున్న అసోసియేషన్ నాయకులు

ఎన్‌జిఒ హోంలో ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్‌జిఒ హోం మైదానంలో మహిళా ఉద్యోగులకు రెండ్రోజులపాటు నిర్వహించనున్న ఆటల పోటీలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. పోటీలను ఎన్.జి.ఒ సంఘం జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగూరు షరీఫ్ జెండా ఊపి ప్రారంభించారు. మొదటి రోజు లెమన్ అండ్ స్పూన్ మ్యూజికల్ చైర్స్, టాగ్ ఆఫ్ వార్, బాల్ బాస్కెట్ పోటీలు నిర్వహించారు. జిల్లా మహిళా ఉద్యోగ విభాగం చైర్మన్ రాధారాణి, కన్వీనర్ లక్ష్మీరమ్య, జాయింట్ సెక్రటరీ శివజ్యోతి ఆధ్వర్యంలో ఈ ఈ పోటీలు జరిగాయి. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన దాదాపు 200 మంది మహిళా ఉద్యోగులు ఈ పోటీలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్యాంసుందర శ్రీనివాస్ రాజశేఖర్, వెంకట రెడ్డి, సుకుమార్, శ్రీధర్‌రెడ్డి, నగర నాయకులు సయ్యద్ జానీబాషా తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలైన వారికి మార్చి 8న మహిళా దినోత్సవం నాడు ఎన్.జి.ఒ కల్యాణ మండపం లో జరిగే సభలో గుంటూరు జిల్లా కలెక్టర్ చే బహుమతులు అందిస్తామని అసోసియేషన్ నాయకులు తెలిపారు.

పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు